# టేకుమట్లలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.

**జెండా ఆవిష్కరించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిప్పిరెడ్డికృష్ణారెడ్డి .**



భూపాల పల్లి ఆగస్టు 15 వుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి కల్పించేందుకు స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీతో పాటు నెహ్రూ, ఇందిరాగాంధీ వంటి నాయకుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. దేశ సేవ కోసం తమ జీవితాలను అంకితం చేసిన నాయకుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.స్వాతంత్ర్య సమరయోధులు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి ఒక్కరికీ మండల కాంగ్రెస్ పార్టీ తరపున కృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వైనాల రవిందర్, జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యులు దొంతుల శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి దాసారపు సదానందం, జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు ఆడెపు సంపత్, మండల ఉపాధ్యక్షులు మాదం కొమురయ్య, మోతె రాజమౌళి, బండి రవీందర్, మండల కోశాధికారి శాస్త్రాల కిరణ్, బీసీ మండల అధ్యక్షులు తోడేటి కుమార్ పాల్గొన్నారు.

అలాగే కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట గట్టయ్య, కత్తి సంపత్, పోలు దాసరి రాజేశం, కొయ్యల చిరంజీవి, సంపత్ రావు, బండ రఘుత్వం రెడ్డి, వంగ నరేష్, కోరె చందు, స్వామిరావు, గునిగంటి మహేందర్, నేరెళ్ల రామకృష్ణ, మండల యువజన అధ్యక్షులు అనిల్, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి యశ్వంత్ రాజేందర్, గ్రామ శాఖ అధ్యక్షులు వెంకన్న, గజ్జి రమేష్, ఓదెలు, ఎడ్ల రమేష్, పంజాల రవి, మల్లేష్, సంగి రవి, అంబాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సామాజిక సేవా పురస్కారం అందుకున్న ఇ.వి. శ్రీనివాస్



సుబేదారి, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) : సామాజిక సేవా రంగంలో అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తిస్తూ ఇ.వి. శ్రీనివాస్ రావుకు బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు లభించింది.స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హనుమకొండలో నిర్వహించిన కార్యక్రమంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ఈ పురస్కారాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా ఇ.వి. శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈ పురస్కారం తనపై మరింత బాధ్యతను పెంచిందని, సమాజ సేవలో మరింత నిబద్ధతతో ముందుకు సాగేందుకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు.పార్లమెంట్ సభ్యురాలు, శాసనమండలి సభ్యులు, శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్, పోలీస్ కమిషనర్, ఇతర ఉన్నతాధికారుల సమక్షంలో ఈ పురస్కారం అందుకోవడం తనకు ఎంతో గౌరవంగా, ఆనందంగా ఉందన్నారు.

తన సేవలను గుర్తించి ఈ పురస్కారాన్ని అందించిన జిల్లా కలెక్టర్, ప్రజాప్రతినిధులు, అధికారులు, నిర్వాహకులకు ఇ.వి. శ్రీనివాస్ రావు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

# ఘనంగా టి .ఆర్ .పి .పార్టీ ఆధ్వర్యంలో80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



భూపాలపల్లి ఆగస్టు 15 వుదయం ప్రతినిధి.జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛా భారతదేశంలో జీవిస్తున్నామని అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన మహనీయుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.స్వాతంత్ర్యం వచ్చి 80 సంవత్సరాలు పూర్తయినప్పటికీ సమాజంలోని పేదలు, బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు, మైనారిటీలు మరియు అణగారిన వర్గాలకు సంపూర్ణ సామాజిక న్యాయం అందాల్సిన అవసరం ఉందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు ప్రతి ఒక్కరికీ సమానంగా అందేలా ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.ప్రత్యేకంగా యువత దేశ భవిష్యత్తు అని, యువతకు నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుతూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, కార్యకర్తలు, యువత మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పర్వతగిరి లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



జెండా ఆవిష్కరించిన మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావుపర్వతగిరి , ఆగస్టు 15 ( వుదయం ప్రతినిధి ):వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పర్వతగిరి గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వేరుగు వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి రాజేశ్వర్ రావుజాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు మాట్లాడుతూ, దేశానికి స్వాతంత్ర్యం సాధించేందుకు ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడారని గుర్తు చేశారు. బ్రిటిష్ పాలన నుంచి భారతదేశానికి విముక్తి కల్పించేందుకు స్వాతంత్ర్య సమరయోధులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు.దేశ స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీతో పాటు నెహ్రూ, ఇందిరాగాంధీ వంటి నాయకుల పాత్ర ఎంతో గొప్పదని పేర్కొన్నారు. దేశ సేవ కోసం తమ జీవితాలను అంకితం చేసిన నాయకుల త్యాగాలను నేటి తరం స్ఫూర్తిగా తీసుకోవాలని సూచించారు.

స్వాతంత్ర్య సమరయోధులు, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ప్రతి ఒక్కరికీ మండల బిఆర్ఎస్ పార్టీ తరఫునఎర్రబెల్లి రాజేశ్వర్ రావు కృతజ్ఞతలు తెలిపారు. వారి త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాతావరణంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏయంసీ మాజీ డైరెక్టర్ పట్టాపురం ఏకాంతం గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షులు రంగు కుమార్ గౌడ్, స్థానిక మాజీ ఎంపీటీసీ మాదుగుల రాజు,మాజీ మహిళా మండల అధ్యక్షురాలు బరిగెల విజయ గ్రామశాఖ అధ్యక్షులు మెరుగు వెంకటేశ్వర్లు మాజీ సర్పంచులు అమడగని రాజు యాదవ్, బానోత్ వెంకన్న నాయక్, మండల సీనియర్ నాయకులు జుల్లపెల్లి దేవేందర్ రావు,చీమల బిక్షపతి, బొట్ల మధు,రంగు కుమార్ (ఫెర్టిలైజర్ )పిండి వెంకటేశ్వర్లు,రాయపురం రమేష్,బూర శ్యామ్ గౌడ్ ,వార్డు సభ్యులు చిన్నపెల్లి విజయ, కొప్పు రాజు, తుంగ రాజు, బొట్ల వెంకన్న,చిరుత విజయ్, దొమ్మటి రాజు,ఇస్లావత్ హరీష్, చింతపట్ల సునీల్ రావు,బల్లె బంధారపు రంజిత్,వెంకట్రాజు,యండి శంషోద్దీన్,దుండి హరీష్, మాదుగుల అఖిల్,మండల కోశాధికారి దబ్బేట నరేష్,సోషల్ మీడియా చిన్నపెల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు.



# నందనం సొసైటీలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు....

**నందనం సొసైటీ చైర్మన్ మాజీ టిస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**

ఐనవోలు , ఆగస్టు 15 ( వుదయం ప్రతినిధి ):హన్మకొండ జిల్లా ఐనవోలు మండలంలోని నందనం సొసైటీలో80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో జాతీయ జెండాను నందనం సొసైటీ చైర్మన్ మాజీ టిస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు ఆవిష్కరించినారు. వర్ధన్నపేట సొసైటీ చైర్మన్ రాజేష్ కన్నా ,
వైస్ చైర్మన్ తక్కళ్లపెల్లి చందర్ రావు , నందనం సొసైటీ డైరెక్టర్లు సంపత్ రావు బుచ్చిరెడ్డి మెటె చిరంజీవి రాజారపు కుమార్ బిర్రు పద్మ కలకోటిఎలేంద్ర చింతబాబు, సీఈవో సంపత్, సిబ్బంది రాజు సర్పంచ్ , రైతులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా మార్నెని రవీందర్ రావు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# స్మైల్ హై స్కూల్లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు.!



హనుమకొండ టౌన్, ఆగస్టు 15(వుదయం ప్రతినిధి) :
హనుమకొండ పట్టణంలోని కుమార్ పల్లి ప్రాంతంలోని టైలర్ స్ట్రీట్లో గల స్మైల్ డీజీ హై స్కూల్లో శనివారం పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించ బడ్డాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ శ్రీనివాస వర్మ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... 1947 ఆగస్టు 15 భారతదేశ చరిత్రలో అత్యంత పవిత్రమైన, చారిత్రక దినం అని అన్నారు. ఇదే రోజున భారతదేశం సుమారు 200 ఏళ్ల బ్రిటిష్ వలస పాలన నుండి విముక్తి పొంది, ఒక స్వతంత్ర సార్వభౌమ దేశంగా అవతరించిన దినంగా ఆయన పేర్కొన్నారు. ప్రతి ఏటా ఆగస్టు 15వ తేదీన స్వాతంత్ర్య దినోత్సవంగా జాతీయ పండుగగా జరుపుకుంటామని ఆయన అన్నారు. అనంతరం వైస్ ప్రిన్సిపల్ త్రివేణి మాట్లాడుతూ...మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ ల వంటి ఎందరో యోధుల త్యాగాలను ఈ రోజు స్మరించుకుంటాం అని అన్నారు. అనంతరము వివిధ సంస్కృతిక కార్యక్రమాలలో విజయము పొందిన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీనివాస వర్మ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు తల్లిదండ్రులు విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పెరిక కుల సంఘం అధ్యక్షుడిగా తూణం స్వామి



ఖానాపురం, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి):గ్రామ పెరిక కుల సంఘం అధ్యక్షుడిగా తూణం స్వామిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కుల సంఘం బాధ్యులు తెలిపారు. అనంతరం కమిటీని ఎన్నుకున్నారు. పెరిక కుల సంఘం అధ్యక్షుడిగా తూణం స్వామి, ఉపాధ్యక్షుడు వడ్డే సతీష్, కోశాధికారి వడ్డే రాజశేఖర్, కార్యదర్శి కన్నె పెద్ద యాకన్న, సలహాదారుడు సిరిపోతుల విక్రమ్, తదితరులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు కుల సంఘం బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుల సంఘం బాధ్యులు కులస్తులు సాంబయ్య, శీను, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న తాహసిల్దార్ ను సన్మానించిన కార్యాలయ సిబ్బంది



ఖానాపురం, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి):ఉత్తమ అవార్డు అందుకున్న తహసిల్దార్ నంగునూరి రమేష్ ను 80 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తాహసిల్దార్ కార్యాలయంలో కార్యాలయ సిబ్బంది శాలువాతో ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రాజారేణుక, ఆర్ ఐ స్వామి, ఎమ్మారై గాయత్రీ, ఎస్ ఓ సుగుణ, సీనియర్ అసిస్టెంట్ వంశీ జోహార్, జూనియర్ అసిస్టెంట్, జిపిఓలు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం

**-- మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ**

**రాజిపేటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు**



పరకాల టౌన్, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) : ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే మనమిప్పుడు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నామని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ తెలిపారు. హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని రాజపేట కాలనీ అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.?ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పంచగిరి జయమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాట త్యాగధనులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.?ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఒంటేరు కుమార్, గడిపే రమ, నాయకులు ఒంటేరు రమేష్, పసుల లక్ష్మణ్, గోవింద రవీందర్, గోవింద ప్రకాష్,ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే స్వాతంత్ర్యం: మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మరాజపేటలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలుపరకాల:ఎందరో మహనీయుల పోరాటాలు, త్యాగాల ఫలితంగానే మనమిప్పుడు స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అనుభవిస్తున్నామని 18వ వార్డు మాజీ కౌన్సిలర్ పంచగిరి జయమ్మ తెలిపారు. హనుమకొండ జిల్లా పరకాల పట్టణంలోని రాజపేట కాలనీ అంబేద్కర్ సెంటర్ వద్ద కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పసుల శ్రీనివాస్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన పంచగిరి జయమ్మ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి, స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. స్వాతంత్ర్య పోరాట త్యాగధనులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఒంటేరు కుమార్, గడిపే రమ, నాయకులు ఒంటేరు రమేష్, పసుల లక్ష్మణ్, గోవింద రవీందర్, గోవింద ప్రకాష్, ఏకు సారంగపాణి, గడిపే ప్రశాంత్, కోయిల పాణి, గోవింద రాజేష్, విద్యాలయ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గోపి, విద్యార్థులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఏకు సారంగపాణి, గడిపే ప్రశాంత్, కోయిల పాణి, గోవింద రాజేష్, విద్యాలయ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ గోపి, విద్యార్థులు, స్థానిక ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా రెపరెపలాడిన ముచ్చన్నెల జెండాలు



ఖానాపురం, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి):80వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంతో పాటు మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయంలో, పాఠశాలలో,కాలేజీలలో, బ్యాంకులలో, వివిధ యూత్ సంఘాల ఆధ్వర్యంలో, కుల సంఘాల ఆధ్వర్యంలో, ఆటో యూనియన్, ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో, తాపీ మేస్త్రీ సంఘం ఆధ్వర్యంలో, వివిధ పార్టీల ఆధ్వర్యంలో మువ్వన్నెల జండాలను ఆవిష్కరించారు. మండల కేంద్రంలోని ఎన్ హెచ్ 365 జాతీయ రహదారి క్రింది బస్టాండ్ సమీపంలో ఏఎంసీ వైస్ చైర్మన్ శాఖమూరి హరిబాబు, తాహసిల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ నంగునూరి రమేష్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత, స్థానిక పోలీస్ స్టేషన్లో ఎస్ఐ జి రామ్మోహన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారి జ్యోతి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సొసైటీ చైర్ పర్సన్ వల్లే శ్రీనివాస్, చైతన్య మండల సమైక్య కార్యాలయంలో అధ్యక్షురాలు తూటి ప్రభావతి, ఎమ్మార్సీ కార్యాలయంలో మండల అభివృద్ధి అధికారి, పశు వైద్యశాలలో పశువైద్యాధికారి శ్రీకాంత్, రైతు వేదిక కార్యాలయంలో ఏవో బోగ శ్రీనివాస్, మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ల పోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్, గణేష్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఎస్ఐ, గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారి ప్రత్యూష, తో పాటు 21 గ్రామ పంచాయతీల పరిధిలో ఆయా గ్రామాల సర్పంచులు, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, కాలేజీలలో ఆయా ప్రిన్సిపాల్, వివిధ సంఘాల ఆధ్వర్యంలో ఆయా సంఘాల అధ్యక్షులు. వివిధ పార్టీల ఆధ్వర్యంలో ఆయా పార్టీల మండల గ్రామ అధ్యక్షులు జండాలను ఆవిష్కరించారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న మండల అధికారులు

**ప్రజా ప్రతినిధులు అధికారులు నాయకులు అభినందనలు.**



ఖానాపురం, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి):మండల గ్రామ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజల సమస్యల పరిష్కారంలో తమదైన పాత్రను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలను అందిస్తున్న వివిధ శాఖల అధికారులను ప్రభుత్వం గుర్తించి కిలా వరంగల్ కోటలో ఏర్పాటుచేసిన 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా దేవాదాయ శాఖ, అటవీశాఖ మంత్రి కొండా సురేఖ, కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ అవార్డు ప్రశంస పత్రం అందుకున్నట్లు అధికారులు తెలిపారు. ఉత్తమ అవార్డు ప్రశంస పత్రంను మంత్రి, కలెక్టర్, డిసిపి చేతుల మీదుగా అందుకున్న అధికారులు తాహసిల్దార్ నంగునూరి రమేష్, ఖానాపురం, నల్లబెల్లి మండలాల ఇంటలిజెన్స్ ఫీల్డ్ ఆఫీసర్ లింగంపల్లి కుమార్, అయోధ్య నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి మాలతి, దబ్బిరిపేట శివారు రమణకతండా ఐటీడీఏ పరిధి ఉపాధ్యాయురాలు సౌజన్యలు ఉత్తమ అవార్డు ప్రశంస పత్రం అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ అవార్డు అందుకున్న అధికారులు తాహసిల్దార్, ఇంటెలిజెన్స్ ఫీల్డ్ ఆఫీసర్, పంచాయితీ కార్యదర్శి, ఉపాధ్యాయురాలు మండల గ్రామ తండా ప్రజలకు అధికారులకు ప్రజాప్రతినిధులకు నాయకులకు సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉత్తమ అవార్డు ప్రశంస పత్రం అందుకున్న అధికారులకు మండల అధికారులు ప్రజా ప్రతినిధులు వివిధ పార్టీల నాయకులు మండల గ్రామల తండాల ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# విద్యార్థుల ప్రోత్సాహానికి పూర్వ విద్యార్థి రూ.20 వేల వార్షిక బహుమతి

రాయపర్తి ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): రాయపర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 1971--72 విద్యా సంవత్సరానికి చెందిన పూర్వ విద్యార్థి గూడూరు రమేష్‌బాబు తన పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ, కుటుంబ సభ్యుల స్మారకార్థం విద్యార్థుల ప్రోత్సాహానికి ఆర్థిక సహాయం అందించారు.పదో తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థుల్లో ప్రథమ స్థానానికి రూ.10,116, ద్వితీయ స్థానానికి రూ.5,116, తృతీయ స్థానానికి రూ.3,116 చొప్పున నగదు బహుమతులు అందించారు. పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థుల్లో మంచి నడవడిక కలిగిన ఇద్దరిని ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.516 చొప్పున ప్రోత్సాహక నగదు అందించారు. విద్యార్థులందరికీ మిఠాయిలు పంపిణీ చేశారు.తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించేందుకు ప్రతి సంవత్సరం రూ.20 వేల విలువైన ప్రోత్సాహక బహుమతులు అందజేస్తానని రమేష్‌బాబు ప్రకటించారు.ఆయన స్ఫూర్తితో మరికొందరు దాతలు కూడా విద్యార్థులకు అండగా నిలిచారు. ఆకుల సురేందర్‌రావు ప్రతి సంవత్సరం రూ.5 వేల ప్రోత్సాహక బహుమతులు అందిస్తానని ప్రకటించారు. ఆకుల నరేంద్రరావు కూడా విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించేందుకు ముందుకు వచ్చారు.రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు రావుల భాస్కర్‌రావు పాఠశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం అందిస్తామని ప్రకటించి సహకారం అందించారు. ఇదే పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న ఎస్వీబీ శర్మ జాతీయ పండుగల సందర్భంగా ప్రతి సంవత్సరం విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేస్తూ తన వంతు ప్రోత్సాహాన్ని అందిస్తున్నారు.
ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గారే కృష్ణమూర్తి, గ్రామ సర్పంచ్ సహింద్ర బిక్షపతి, పాఠశాల ఎస్ఎంసీ చైర్మన్ రేణుక, లైన్స్ క్లబ్ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఎస్వీబీ శర్మ, ఉపేందర్, సురేందర్, పీడీ శ్రీనివాస్, ప్రవీణ్‌రెడ్డి, రోజారాణి, రాధ, సంధ్య, స్వప్న, నరసింహులు, దేవేందర్, నాన్‌టీచింగ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు ప్రశంసలు



పెద్దవంగర, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పెద్దవంగర పోలీస్ స్టేషన్ రైటర్ సుంకరి ప్రశాంత్ కు ఉత్తమ ప్రశంసా అవార్డు లభించింది. ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ స్టేడియంలో నిర్వహించిన కార్యక్రమంలో స్టేషన్ రైటర్ గా విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ సేవలు అందించినందుకు ఈ గౌరవం దక్కింది. ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రామచంద్రు నాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీశ్, జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో, బాధ్యతాయుతంగా సేవలందించినందుకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, బంధువులు, స్నేహితులు అభినందించారు. ఆయనతో పాటుగా ఆర్ఐ ఎండీ నజీముద్దీన్, వడ్డెకొత్తపల్లి ఆయుర్వేదిక్ వైద్యశాల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ రవి కుమార్, ఉత్తమ పశు వైద్యాధికారిగా డాక్టర్ రాజశేఖర్ లు ప్రశంసా పత్రాలు అందుకున్నారు.

# భక్తుల సౌకర్యార్థం బోరింగ్ కు మరమ్మతులు

## సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి రమేష్.



ఖానాపురం, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి):నేడు ఆదివారం పోచమ్మ(ముత్యాలమ్మ) తల్లికి బోనాల పండుగ సందర్భంగా పోచమ్మతల్లికి బోనం ఎత్తుకొని తల్లికి నైవేద్యం బోనం చీరే సారే గాజులను సమర్పించి
మొక్కులు తరలించుకోవడానికి వచ్చే భక్తులుకు ఎలాంటి అసౌకర్యం నీటి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకే ముందస్తుగా పోచమ్మ తల్లి గుడి వద్ద ఉన్న బోరింగ్ కు గ్రామ సర్పంచ్ పాలకవర్గం దగ్గరుండి మరమ్మతులను బోరింగ్ మెకానిక్ ముదుసు రమేష్ చె మరమ్మతులు చేయిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ సర్పంచ్ల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఉప్పు రాజు, వార్డు సభ్యులు గుండ్లపల్లి విజయ్, మమ్మద్ ఆజాహర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రాయపర్తి మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





రాయపర్తి ఆగస్టు 15(వుదయం ప్రతినిధి):మండల కేంద్రంతో పాటు మండలంలోని 40 గ్రామ పంచాయతీలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఎమ్మార్వో కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయం, పోలీస్ స్టేషన్, అంబేద్కర్ విగ్రహం, అమరవీరుల స్తూపం, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, బిజెపి కార్యాలయంలో, పీఏసీఎస్ కార్యాలయాలో గురుకుల పాఠశాలలో , కస్తూరిబాయ్ గాంధీ పాఠశాలలోతో పాటు అన్ని గ్రామాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు.ఎమ్మార్వో కార్యాలయంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మార్వో ముల్కనూరి శ్రీనివాస్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాల ఫలితంగానే మనం స్వేచ్ఛా వాయువులుపీలుస్తున్నామని అన్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ఉద్యోగుల ప్రధాన కర్తవ్యమని పేర్కొన్నారు.
ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో పాక శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరేలా కృషి చేయడంతో పాటు గ్రామాల్లో పారిశుద్ధ్యం, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.పోలీస్ స్టేషన్‌లో ఎస్సై ముత్యం రాజేందర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భద్రత, ప్రజల రక్షణ కోసం పోలీసులు నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రజలు చట్టాలను గౌరవిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులకు సహకరించాలని కోరారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని పేర్కొన్నారు.అంబేద్కర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కమిటీ అధ్యక్షుడు, దళితరత్న అయిత మల్లేష్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యంతో పాటు సమానత్వం, సామాజిక న్యాయం కోసం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చేసిన కృషిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడుకుంటూ బాధ్యతాయుత పౌరులుగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.అమరవీరుల స్తూపం వద్ద నిర్వహించిన వేడుకల్లో మూనవత్ నరసింహ నాయక్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలను అర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులు అర్పించారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటంలో ప్రతిఒక్కరూభాగస్వాములు కావాలని అన్నారు.కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఈదులకంటి రవీందర్ రెడ్డి జాతీయ జెండానుఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులఆశయాలనుముందుకుతీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.ప్రజాస్వామ్య విలువలు, రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడుతూ దేశ ప్రగతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.రైతు వేదిక కార్యాలయంలో ఏవో వీరభద్రం జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు రైతులు వెన్నెముకగా నిలుస్తున్నారని అన్నారు.రైతులకు అవసరమైన సహకారం అందిస్తూ వ్యవసాయ రంగ అభివృద్ధికి కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. రైతులు ఆధునిక సాగు పద్ధతులను అవలంబించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు.రాయపర్తి మండలంలోని మొత్తం 40 గ్రామ పంచాయతీలలో సర్పంచులు, అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గ్రామాల్లో జాతీయ గీతాలాపన, స్వాతంత్ర్య సమరయోధుల స్మరణతో దేశభక్తి వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లు సముద్రాల సరిత, బుర్ర కవిత, నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి, ఉల్లంగల యాదగిరి, బీరం వెంక రెడ్డి, గబ్బెట బాబు, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర సమరయోధుల త్యాగఫలితమే నేటి స్వేచ్ఛా భారతదేశం

## కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్



పరకాల టౌన్, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) : ఆనాటి స్వాతంత్ర సమరయోధుల అమూల్యమైన త్యాగ ఫలితంగానే నేటి భారతదేశం స్వేచ్ఛగా జీవిస్తోందని పరకాల 19వ వార్డు కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ పేర్కొన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని పరకాల పట్టణంలోని 19వ వార్డులో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్ కొయ్యడ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.
?ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎంతోమంది వీరులు ప్రాణాలను పణంగా పెట్టి పోరాటం చేయడం వల్లే మనమందరం ఈరోజు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని, వారి త్యాగాలను ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పిలుపునిచ్చారు.?అనంతరం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన అందిస్తోందని తెలిపారు. ఆనాడు మాజీ ప్రధాని స్వర్గీయ ఇందిరా గాంధీ భూసంస్కరణల ద్వారా ఎస్సీ, ఎస్టీ, బీసీలకు ఏ విధంగా అండగా నిలిచారో, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే బాటలో పయనిస్తూ పేదల కలలను నెరవేరుస్తోందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, రాజీవ్ ఆరోగ్యశ్రీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ మరియు రైతుల రుణమాఫీ వంటి పథకాలను ప్రభుత్వం పెద్ద ఎత్తున అమలు చేస్తోందని ఆయన కొనియాడారు.?ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ సభ్యులు ఎంబీ రంజాన్ అలీ, పూసల సదానందం, దుప్పటి రాజేష్, జేరిపోతుల గోపి, నీకు సురేష్, వెల్తూరి సమంత, వర్ధన్, సాయి, అంగన్వాడీ టీచర్ సునీత, రాహుల్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# మహాదేవపూర్ ప్రెస్ క్లబ్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





మహాదేవపూర్:ఆగస్టు 15(వుదయం ప్రతినిధి )మహాదేవపూర్ మండలకేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను గౌరవ అధ్యక్షుడు బి రామారావు, సలహాదారులు శశాంక్, శ్రీనివాస్, నేతృత్వంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మీర్జా ముబీన్ ఆధ్వర్యంలో శనివారం వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షుడు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను స్మరించుకున్నారు ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ సమాజంలో పత్రికారంగం వహించే పాత్రను, భావప్రకటన స్వేచ్ఛను పరిరక్షించడంలో విలేకరుల బాధ్యతను గుర్తుచేశారు. దేశ పురోగతిలో పాత్రికేయులు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు.అనంతరం సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు ఒకరికొకరు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకొని తీపి పదార్థాలను పంపిణీ చేసుకున్నారు.ఈ వేడుకల్లో ప్రెస్ క్లబ్ సభ్యులు, జాగారి అశోక్, చిటికేసి శ్రీనివాస్,మజీద్,వీర గంటి రాజు,శాకేత్, రమేష్, సాగర్ల రాజు, దేవేందర్, రాజు,తోపాటు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కం అశోక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వామన్ రావు, ఆకుతోట సుధాకర్, ఉస్మాన్, పరుషబోయిన నగేష్ యాదవ్,ప్రదీప్, గుడాల శ్రీనివాస్, నాగరాజు,కూరతోట కృష్ణ మూర్తి,ఎమ్మార్పీఎస్ మండలం మాజీ అధ్యక్షుడు బెల్లంపల్లి నురేష్ మాదిగ,తోపాటు పాత్రికేయులు,ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు,క్లబ్ కార్యవర్గ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# వాడ వాడలా మువ్వన్నెలజెండా.. ఘనంగా స్వాతంత్ర్య సంబరాలు..



వర్ధన్నపేట ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని వర్ధన్నపేట మండలంలోని తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ విజయ్ కుమార్, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో వెంకటరమణ, పోలీస్ స్టేషన్లో ఎస్సై సాయిబాబా , జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల ఆశ్రమ పాఠశాల లో ప్రిన్సిపల్స్ ,13 పంచాయతీలతో సర్పంచులు మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో శనివారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ పాలకుర్తి సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండానుఆవిష్కరించారు.అనంతరం జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించి, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకున్నారు.ఈ సందర్భంగా చైర్మన్ సారంగపాణి మాట్లాడుతూ దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని దేశ ప్రగతికి కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కమ్మం కృష్ణ, వైస్ చైర్మన్ నేతావత్ శిభారాణి, కౌన్సిలర్లు బెజ్జం పాపారావు, బానోతు జ్యోతి, సునావత్ కమిలి, మాలోతు దేవేందర్, తిరుపతి సురేష్, చిలువేరు రమ, సిలువేరు కుమారస్వామి, తిరుపెల్లి వాణి, మున్సిపల్ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ నాయకులు, వార్డు అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# సమాజసేవకు విశ్రాంత ఉద్యోగులు పునరంకితం కావాలి

## 'ప్రణామ్' ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## సీనియర్ సిటిజన్లకు క్రీడా పోటీలు.. 70 ఏళ్లు దాటిన వారికి ఆత్మీయ సన్మానం

హనుమకొండ టౌన్, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) :
విశ్రాంత ఉపాధ్యాయులు, ఉద్యోగులు తమ అనుభవంతో సమాజసేవకు పునరంకితం కావాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా హనుమకొండలోని రెడ్‌క్రాస్ 'ప్రణామ్' సీనియర్ సిటిజన్స్ సెంటర్‌లో వయోధికులకు క్యారమ్స్, చెస్, టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే 70 ఏళ్లు పైబడిన 26 మంది సీనియర్ సిటిజన్లను ఘనంగా ఆత్మీయ సన్మానం చేశారు.
?ఈ కార్యక్రమానికి పెండ్యాల కొమురయ్య అధ్యక్షత వహించగా, బూర రాజేందర్ సభా సంధానకర్తగా వ్యవహరించారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ పి. విజయచందర్ మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగుల సేవలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. విశిష్ట అతిథి పెద్ది వెంకటనారాయణ మాట్లాడుతూ రెడ్‌క్రాస్ ద్వారా బ్లడ్ బ్యాంక్, తలసేమియా సేవలు, మహిళలకు టైలరింగ్ శిక్షణ, అనాథ ఆశ్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రతి మాజీ రాష్ట్ర అధ్యక్షుడు పులి సరోత్తమ్‌రెడ్డి మాట్లాడుతూ దేశ జనాభా పెరిగిన దృష్ట్యా సామాజిక బాధ్యత మరింత పెరిగిందన్నారు.
? డిజిటియు రాష్ట్ర అధ్యక్షుడు, క్రీడల కమిటీ సభ్యులు కొమురయ్య పెండ్యాల మాట్లాడుతూ దశాబ్దాల పాటు ఉద్యోగ సేవలు అందించిన వారు ఇకపై సామాజిక సేవలపై దృష్టి సారించాలని కోరారు. 'ప్రణామ్' తరపున విద్యార్థులకు ఐటీ, ఏఐ (ూ×) రంగాలపై అవగాహన సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.
?ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు వలుపదాసు రవీంద్ర, ఎర్ల కొమురయ్య, ఇమ్మడి సిద్ధేశ్వర్, ఎస్.ఐ. ఇక్బాల్, గుర్బోయిన రాజేందర్, చల్ల గురుగుల దళపతి, పి. అనిల్‌కుమార్, ఆర్. సంపత్, అబ్దుల్లా ఖాన్, నర్సింహారెడ్డి, ఎం. సుధాకర్ సహా సుమారు 110 మంది సీనియర్ సిటిజన్లు పాల్గొన్నారు.

# 48వ డివిజన్‌లో అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు ఘన సత్కారం

## – బిఎల్‌ఓల సేవలు అభినందనీయం



కాజీపేట్ ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) భారత ఎన్నికల సంఘం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' కార్యక్రమంలో భాగంగా గత 45 రోజులుగా రాత్రింబవళ్లు శ్రమించిన బిఎల్ఓ లను 48వ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ తరపున ఘనంగా సత్కరించారు. శనివారం రోజున టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ డివిజన్ ఉపాధ్యక్షులు రామోజు శ్రీనాథ్ ఆధ్వర్యంలో, పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో ఈ ఆత్మీయ కలయిక, సత్కార కార్యక్రమం నిర్వహించబడింది.?ఈ సందర్భంగా బిఎల్‌ఓలుగా విశేష సేవలందించిన అంగన్‌వాడీ టీచర్లు, శారద, రమ, అరుణ ఆశా కార్యకర్తలు మరియు ఆర్పీ (ూా) లను శాలువాలతో బిఆర్ఎస్ నాయకులు ఘనంగా సన్మానించారు.?ఈ కార్యక్రమంలో రామోజు శ్రీనాథ్ మాట్లాడుతూ "ఎండనక, వాననక ఓటర్ల జాబితా సవరణ, కొత్త ఓటర్ల నమోదు వంటి బాధ్యతాయుతమైన విధులను ప్రజాసేవ దృక్పథంతో పూర్తి చేసిన ఈ క్షేత్రస్థాయి మహిళా కార్యకర్తల సేవలు ఎంతో అభినందనీయం. వారి కష్టాన్ని గుర్తించి గౌరవించుకోవడం మనందరి బాధ్యత" అని కొనియాడారు.
?ఈ సత్కార కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు, శ్రేయోభిలాషులు, పార్టీ అభిమానులు మరియు డివిజన్ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రతి సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమం.

## జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు. మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత,



ఖానాపురం, ఆగస్టు 15.(వుదయం ప్రతినిధి) :మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి వనపర్తి అద్వైత మండల ప్రజలకు తెలిపారు.
ఈ సందర్భంగా మండల అభివృద్ధి అధికారి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి గ్రామాల నుండి తండాల నుండి ప్రజలు ప్రతి సోమవారం సమస్యల పరిష్కారం కోసం జిల్లా కేంద్రానికి వెళ్లి ఇబ్బంది పడకుండా ఉండేందుకు కోసమే ప్రజల సమస్యల పరిష్కారం కోసం మండల కేంద్రంలోనే ప్రజావాణి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి మండల పరిధిలోని గ్రామాల తండాల ప్రజల సమస్యలను సాల్వ్ చేసే విధంగా ప్రతి సోమవారం మండల కేంద్రంలోని ప్రజావాణి నిర్వహించి ఆయా గ్రామాల తండాల ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే విధంగా ప్రజావాణి కార్యక్రమం ఉపయోగపడుతుందని మండల ప్రజలకు ఎంపీడీవో తెలుపుతూ, మండల ప్రజలు తమ సమస్యలు, వినతులు, అభ్యర్థనలను ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు నేరుగా దరఖాస్తులు అందజేయవచ్చునని తెలుపుతూ, ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖ అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సమస్యలను ఇక్కడికి ఇక్కడే పరిష్కార మార్గం చూపుతారని మండల ప్రజలకు ఎంపీడీవో తెలుపుతూ, ఈ కార్యక్రమాన్ని మండలంలోని 21 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో తెలిపారు.

## దేశ సమగ్రత సార్వభౌమత్వాన్ని కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది

### కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దబ్బెట అనిల్



చిట్యాల:ఆగస్టు 15(వుదయం ప్రతినిధి)దేశ సమగ్రత సార్వభౌమత్వాన్ని కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉంది అని కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దబ్బెట అనిల్ అన్నారు శనివారం చిట్యాల కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు గంగాధర రవీందర్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల అధ్యక్షుడు దబ్బెట అనిల్ హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.అనంతరం దబ్బెట అనిల్ మాట్లాడుతూ ఎందరో త్యాగాల ఫలితమే ఈరోజు భారతదేశం మొత్తం సంబరాలు చేసుకుంటున్నామని భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ వారి ఆశయాల స్ఫూర్తితో ముందుకు నడవాలని పిలుపునిచ్చారు.దేశ సమగ్రత, సార్వభౌమత్వాన్ని కాపాడే బాధ్యత ప్రతి పౌరుడిపై ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి ముఖిరాల మధువంశీ కృష్ణ, తెలంగాణ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కమిటీ చైర్మన్ దబ్బెట రమేష్, జిల్లా నాయకులు చిలుకల రాయకోమురు, మండల ప్రధాన కార్యదర్శి,గడ్డం కొమురయ్య, బీసీ సెల్ మండల అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లకొండ కుమార్, వికలాంగుల మండల అధ్యక్షుడు పిట్టల సాంబయ్య, మాజీ ఎంపీటీసీ,గుర్రపు సునీత తిరుపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆకుల ఆదిరెడ్డి, ఆరెపల్లి నరసింహారావు, దబ్బెట రవి, పుల్ల సమ్మయ్య, క్యాతం మార్కండేయ, చిలుకల సదానందం, సరిగొమ్ముల సదయ్య, యూత్ నాయకులు అల్లం రాజు, ఏకు కిషన్, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల పోలీస్ స్టేషన్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



చిట్యాల,ఆగస్టు 15(వుదయం ప్రతినిధి) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని చిట్యాల పోలీస్ స్టేషన్ ఆవరణలో శనివారం జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిట్యాల సీఐ డి.మల్లేష్ జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం సమర్పించారు. అనంతరం సిబ్బందికి, ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ప్రజలకు రక్షణ కల్పిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు ఎల్లవేళలా ముందుండాలని ఈ సందర్భంగా సీఐ పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఎస్సై పి. సతీష్, ఎస్సై-2 రాజన్ కుమార్, ఎస్సై-3 ఈశ్వరయ్య తో పాటు పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోస్టల్ శాఖ పీఎల్ఐ డ్రైవ్‌లో వరంగల్ జిల్లా స్థాయిలో ప్రథమ విజేతగా కల్లెడ బిపిఎమ్ 'బి.రాజు'

*ఐదు రోజుల్లో రూ. 5.01 లక్షల ప్రీమియం సేకరించి సరికొత్త రికార్డు*

*పర్వతగిరి మండలానికి గర్వకారణంగా నిలిచిన గ్రామీణ డాక్ సేవక్*

*'సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్' ప్రశంసా పత్రం అందజేసిన పోస్టల్ సూపరింటెండెంట్ బి. రవికుమార్*



పర్వతగిరి, ఆగస్టు 15 ( వుదయం ప్రతినిధి ):వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామ శాఖ పోస్ట్ మాస్టర్ బి. రాజు డివిజన్ స్థాయిలో సరికొత్త రికార్డు సృష్టించారు.భారత ప్రభుత్వ పోస్టల్ శాఖ వరంగల్ డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రత్యేక పిఎల్ఐ/ఆర్పిఎల్ఐ స్పెషల్ డ్రైవ్‌లో ఆయన జిల్లాలోనే ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ నెల 10వ తేదీ నుండి 14వ తేదీ వరకు జరిగిన ప్రత్యేక డ్రైవ్‌లో కల్లెడ గ్రామ పరిధిలో అత్యంత ప్రతిభ కనబరిచి, కేవలం ఐదు రోజుల్లోనే రూ. 5,01,969 ల నూతన ప్రీమియంను సేకరించారు. గ్రామీణ డాక్ సేవక్ విభాగంలో వరంగల్ డివిజన్ మొత్తంలోనే అత్యధిక ప్రీమియం సాధించిన ఏకైక వ్యక్తిగా ఆయన మొదటి స్థానంలో నిలిచారు.కల్లెడ గ్రామానికి, పర్వతగిరి మండలానికి పేరు తెచ్చిన బి. రాజు ప్రతిభను గుర్తిస్తూ,స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా నేడు వరంగల్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ బి. రవికుమార్ చేతుల మీదుగా రాజుకు ప్రతిష్టాత్మక "సర్టిఫికేట్ ఆఫ్ ఎక్సలెన్స్" (జవతీ-అటఱఅఫ్షవ శీట జుఞఎవశ్రీశ్రీవఅఎవ) ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కల్లెడ గ్రామానికి చెందిన యువకుడు డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం పట్ల గ్రామ ప్రజలు, పర్వతగిరి మండల పోస్టల్ సిబ్బంది హర్షం వ్యక్తం చేస్తూ రాజుకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నార్త్ సబ్ డివిజన్ ఇన్స్పెక్టర్ లావుద్య సైదానాయక్, ఏఎస్పీ వరప్రసాద్,ఐపిసి సుమన్,యంఓ నాగరాజు, పోస్ట్ మాస్టర్ నసిరుద్దిన్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం కట్టుబడి ఉంది

### ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి





జయశంకర్ భూపాలపల్లి:ఆగస్టు 15(వుదయం జిల్లా ప్రతినిధి) ప్రజా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వం కట్టుబడి ఉందని ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం ఐడిఓసి కార్యాలయంలో నూతన డిజిటలైజ్డ్ ప్లాస్టిక్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి, భూపాలపల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మతో కలిసి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ రాష్ట్రంలో కోటికి పైగా డిజిటలైజ్డ్, భద్రతా ప్రమాణాలతో కూడిన ప్లాస్టిక్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రజలకు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పారదర్శకంగా అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల రూపకల్పన, పంపిణీకి చర్యలు తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 48 గంటల్లోనే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిందని ప్రభుత్వ విప్ తెలిపారు. దీని ద్వారా మహిళలు, విద్యార్థినులు విద్య, ఉద్యోగాలు, స్వయం ఉపాధి అవకాశాల కోసం స్వేచ్ఛగా ప్రయాణిస్తూ ఆర్థికంగా, సామాజికంగా సాధికారత సాధిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా పేదలకు నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. పాఠశాలలు, హాస్టళ్లలో విద్యార్థులకు సన్న బియ్యంతో పాటు నాణ్యమైన అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు 11 వేల మంది ఉపాధ్యాయుల నియామకం చేపట్టినట్లు తెలిపారు. నవంబర్ నుండి రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు 5 లక్షల ప్రమాద బీమా అమలు చేయనున్నట్లు వివరించారు.భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, డూప్లికేట్ చేయడానికి వీలు లేని విధంగా 9 రకాల అత్యాధునిక భద్రతా ఫీచర్లతో నూతన డిజిటల్ స్మార్ట్ రేషన్ కార్డులను ప్రభుత్వం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ బియ్యం పొందేందుకు మాత్రమే కాకుండా, రాష్ట్రంలో ఎక్కడైనా రేషన్ పొందేందుకు పోర్టబిలిటీ సౌకర్యంతో పాటు కళ్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్, ఆరోగ్యశ్రీ, స్కాలర్‌షిప్‌లు తదితర ప్రభుత్వ సేవలు, పథకాలలో గుర్తింపు కార్డుగా ఉపయోగపడే విధంగా రూపొందించినట్లు తెలిపారు. భూపాలపల్లి నియోజకవర్గంలో 14,955 మంది, మంథని నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 7,197 మంది మొత్తంగా 22,152 మంది కుటుంబ సభ్యుల పేర్లను పాత రేషన్ కార్డుల్లో చేర్చినట్లు వెల్లడించారు. 49,874 మంది లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు కొత్తగా ఏర్పడిన కుటుంబాలకు సంబంధించి భూపాలపల్లి నియోజకవర్గంలో 11,836 మంది, మంథని నియోజకవర్గ పరిధిలో 5,485 మంది, హన్మకొండ జిల్లా పరిధిలోని శాయంపేట మండలంలో 17,301 మంది కలిపి మొత్తం 49,874 మంది లబ్ధిదారులకు కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు అందిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డిజిటలైజ్డ్ స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత, భద్రత, సౌలభ్యం అందుబాటులోకి వస్తుందని తెలిపారు.క్యాబినెట్ సబ్‌కమిటీ సిఫార్సుల మేరకు కొత్త ఆహార భద్రత కార్డుల జారీ ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డుల్లో హోలోగ్రామ్, తెలంగాణ ప్రభుత్వ హిడెన్ ఇమేజ్, మైక్రో టెక్స్ట్, వాటర్‌మార్క్, ఇన్విజిబుల్ యువి లోగో, క్యూ ఆర్ కోడ్ తదితర అత్యాధునిక భద్రతా లక్షణాలు ఉన్నాయని వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డులను టి రేషన్ మొబైల్ యాప్‌తో అనుసంధానం చేసినట్లు కలెక్టర్ తెలిపారు. లబ్ధిదారులు తమ రేషన్ కార్డు నంబర్‌ను యాప్‌లో నమోదు చేసుకుని డిజిటల్ రేషన్ కార్డును వీక్షించడంతో పాటు ప్రతి నెల కేటాయించే రేషన్ సరుకుల వివరాలను సులభంగా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.లబ్ధిదారులు స్మార్ట్ రేషన్ కార్డు లేదా మొబైల్ యాప్‌లోని డిజిటల్ ప్రతిని వినియోగించి రేషన్ సరుకులు పొందవచ్చని, దీనివల్ల ప్రజలకు మరింత సౌకర్యవంతమైన సేవలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.జిల్లాలో సంక్షేమ పథకాల అమలు సమర్థవంతంగా జిల్లాలో అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా జిల్లా యంత్రాంగం చర్యలు చేపడుతోందని కలెక్టర్ తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను వేగంగా, పారదర్శకంగా అందించేందుకు సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ హరికృష్ణ, పౌర సరఫరాల అధికారి కిరణ్ కుమార్, పోలీస్ బోర్డ్ సభ్యులు రామనరసింహా రెడ్డి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజాబాబు, మున్సిపల్ చైర్మన్ బుర్రా కొమురయ్య , వైస్ చైర్మన్ అంబాల శ్రీనివాస్, కౌన్సిలర్ అప్పం కిషన్, అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## 108 ,102 ఉద్యోగులకు ఉత్తమ సేవ పురస్కారం





ధర్మసాగర్ ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): ఈరోజు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హనుమకొండ జిల్లా పోలీస్ పారేడ్ గ్రౌండ్ లో జరిగిన స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో 108 మరియు 102 సర్వీసులకు ఉత్తమ సేవ కులుగా ధర్మసాగర్ మండలం నుండి హనుమకొండ కలెక్టర్ ఎంపిక చేయడం జరిగింది. 108 ఉత్తమ సేవ చేసినందుకు గాను మంకిడి నాగేశ్వరరావు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్, 102 గర్భిణీ స్త్రీలకు ఉత్తమ సేవ చేసినందుకుగాను మాచర్ల వెంకటేష్ కెప్టెన్ కు ఉత్తమ అవార్డులు మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి చేతుల మీదుగా ఈ అవార్డులు తీసుకున్నారు.

ఈ సందర్భంగా 108 ప్రోగ్రాం మేనేజర్ పాటి శివకుమార్, హన్మకొండ జిల్లా మేనేజర్ మండ శ్రీనివాస్ అభినందించారు. ఈ కార్యక్రమంలో 108 మరియు 102 సిబ్బంది పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లా గ్రంథాలయంలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు.



వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 15.

వరంగల్ జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మీసాల ప్రకాష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎందరో మహనీయుల త్యాగాలు, పోరాటాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని విద్యార్థులు, పాఠకులకు సూచించారు. మహాత్మా గాంధీ ఆధ్వర్యంలో సాగిన శాంతియుత స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు, దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు ప్రాణత్యాగాలు చేశారని గుర్తుచేశారు. వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి పి. బుగ్గారెడ్డి, లైబ్రేరియన్ ఎం. చిన్నబాబు, సిబ్బంది అరుణ, రజిత, లలిత, లక్ష్మి, మట్టెవాడ హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు, మాజీ కార్పొరేటర్ మహమ్మద్ యాకుబ్ పాషా, కాంగ్రెస్ నాయకులు మబ్బు ప్రవీణ్, సిలువేరు సాంబయ్య, సకినాల రజనీకాంత్, బూర సురేష్, గూడ శారద, కొండమీది సదానందం, ఠాగూర్ బజరంగ్ సింగ్, గూడ నవీన్, బల్ల సదానందం, దౌడు నాగరాజ్ తదితరులు, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతం చేశారు.

## ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




జయశంకర్ భూపాలపల్లి: ఆగస్టు 15(వుదయం ప్రతినిధి) మండల కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహించాలి అని ప్రజల సమస్యలను తక్షణవే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ప్రతి సోమవారం మండల కేంద్రాల్లో ప్రజావాణి నిర్వహణపై శనివారం ఒక ప్రకటన జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల సమస్యలను స్థానికంగానే తెలుసుకుని, వాటికి సత్వర పరిష్కారం చూపే ఉద్దేశంతో ప్రతి సోమవారం మండల కేంద్రాల్లోని ఎంపిడిఓ కార్యాలయంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించాలని కలెక్టర్ తెలిపారు.మండల ప్రజలు తమ సమస్యలు, వినతులు, అభ్యర్థనలను ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత అధికారులకు నేరుగా సమర్పించవచ్చని పేర్కొన్నారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి దరఖాస్తును సంబంధిత అధికారులు పరిశీలించి, నిబంధనల మేరకు సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని సూచించారు. హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి సహాయతను అందించాలని, ప్రతి దరఖాస్తు ప్రజావాణి పోర్టల్ లో నమోదుల్లో చేయాలని స్పష్టం చేశారు.ప్రజలు మండల స్థాయిలోనే తమ సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉన్నందున ఈ ప్రజావాణి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సూచించారు.

## చిట్యాల ప్రెస్ క్లబ్ లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### అధ్యక్షుడు కాట్రేవుల ఐలన్న జెండా ఆవిష్కరణ




చిట్యాల:ఆగస్టు 15,(వుదయం ప్రతినిధి)చిట్యాల మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు కాట్రేవుల ఐలన్న జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ పాలన నుండి విముక్తి కలుగజేసిన ఎందరో అమరవీరుల త్యాగ ఫలితమే ఈ స్వాతంత్ర్య దినోత్సవం అని అన్నారు.స్వాతంత్ర్య ఫలాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పిలుపునిచ్చారు.జర్నలిస్టులుగా ప్రజలకు నిజాలు చేరవేయడమే తమ కర్తవ్యమని, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ సభ్యులు కట్కూరి రమేష్,చింతల రమేష్, కొత్తపల్లి రాము,పుల్ల రవితేజ, వెల్దండి సత్యం, కట్కూరి శ్రీనివాస్, బొల్లా రాజేందర్, రాజశేఖర్, గుర్రపు రాజమౌళి, సరిగమ్ముల రాజేందర్, బుర్ర రమేష్, మడిపడిగేసంపత్ కుమార్, తో పాటు కాంగ్రెస్, టీఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, యువజన సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



పెద్దవంగర, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): మండల వ్యాప్తంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంతో పాటుగా, అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, పార్టీ కార్యాలయాల్లో అధికారులు, సర్పంచులు, ప్రధానోపాధ్యాయులు, నాయకులు మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బలభద్ర వినోద్ కుమార్, ఎంపీడీవో సురేష్, ఎస్సై చిలువేరు ప్రమోద్ కుమార్, మండల వ్యవసాయ అధికారి గుగులోత్ స్వామి నాయక్, ఏపీఎం ఎండీ మహమూద్ పాషా, ఎంఈవో బుధారపు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రంగు మురళి, బీఆర్ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, బీజేపీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కట్టోజు భాస్కరా చారి, కేజీబీవీ పాఠశాలలో ఎస్ఓ గంగారపు స్రవంతి, బీసీ సంక్షేమ వసతి గృహంలో వార్డెన్ అనపురం లింగన్న, ఏఈవోలు, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు దేశభక్తిని పెంపొందించుకోవాలని అన్నారు. ఎందరో మహానుభావుల త్యాగ ఫలితమే దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. స్వాతంత్ర్యంతోనే అభివృద్ధి ఫలాలు ప్రతి ఒక్కరికి అందుతున్నాయని అభివర్ణించారు.

## ఉత్తమ అవార్డు అందుకున్న డాక్టర్ రామ నర్సయ్య



తొర్రూరు ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి):గత సంవత్సరం పాటు లయన్స్ క్లబ్ ఆఫ్ తొర్రూరు మాజీ అధ్యక్షులు డాక్టర్ రామ నర్సయ్య ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా డాక్టర్ రామ నర్సయ్యకు ఉత్తమ అవార్డు లభించింది. శనివారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆవరణలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్య అతిథిగా డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ జాటోత్ రామచంద్రనాయక్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిల్లా ఎస్పీ శబరీష్ ల చేతుల మీదుగా ఉత్తమ అవార్డును అందుకున్నారు. గత సంవత్సరం పాటు లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా అనేక సేవా కార్యక్రమాలు చేసినందుకు గుర్తింపుగా ఈ అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న డాక్టర్ రామ నర్సయ్యను లయన్స్ క్లబ్ ప్రతినిధులు అభినందించారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి.



పరకాల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) : పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, అమరధామంలో నిర్వహించిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యత అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని పిలుపునిచ్చారు. అమరవీరుల త్యాగాల పునాదులపై నిర్మితమైన భారతదేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడంలో కాంగ్రెస్ పార్టీ కీలక పాత్ర పోషించిందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల జీవిత గాథలు నేటి తరానికి ఆదర్శమని, వారి దేశభక్తి, సేవాభావాన్ని ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహాత్మా గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్య సాధన దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. గ్రామీణాభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం సాధనలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం రాష్ట్ర ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# ఘనంగా 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



ధర్మసాగర్ ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి)ఈరోజు ధర్మసాగర్ మండలం ధర్మసాగర్ తహసిల్దార్ కార్యాలయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. తాసిల్దార్ బౌసింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. తాసిల్దార్ మాట్లాడుతూ, స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ, రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ,కలెక్టర్ ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా సంక్షేమం ,అభివృద్ధి.ప్రజలకు చేరువలో ఉంటామని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అనిల్ కుమార్, గ్రామ సర్పంచి మాచర్ల జ్యోతి– ఏలియ , తాసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్న పర్వతగిరి సీఐ. బి. రాజగోపాల్, మండల అధికారులు



పర్వతగిరి ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి):80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పర్వతగిరి పోలీస్ స్టేషన్ సీఐ. బి. రాజగోపాల్ కు ఉత్తమ ప్రశంసా అవార్డు లభించింది.

ఈ సందర్భంగా హన్మకొండ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో పర్వతగిరి సీఐ. బి. రాజగోపాల్ గా విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ సేవలు అందించినందుకు ఈ గౌరవం దక్కింది. రాష్ట్ర గృహ నిర్మాణం, రెవెన్యూ శాఖాల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి , వరంగల్ పోలీస్ కమిషనర్ శ్వేత ఐపీఎస్ , ఎంపీ కడియం కావ్య ల చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో, బాధ్యతాయుతంగా సేవలందించినందుకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, బంధువులు, స్నేహితులు అభినందించారు.

# నల్లబెల్లిలో వైభవంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మువ్వన్నెల జెండాను ఆవిష్కరించిన తహసీల్దార్ ముప్పు కృష్ణ, ఎస్సై సాయి ప్రసన్నకుమార్**



నల్లబెల్లి, ఆగస్టు 15(వుదయం) నల్లబెల్లి మండల కేంద్రంతో పాటు పరిసర ప్రాంతాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం అత్యంత వైభవంగా, పండుగ వాతావరణంలో నిర్వహించారు. మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు, వివిధ ప్రజా సంఘాలు, విద్యాసంస్థల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజాప్రతినిధులు మువ్వన్నెల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం సమర్పించారు. మండల తహసీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో తహసీల్దార్ ముప్పు కృష్ణ జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలర్పించిన మహనీయుల త్యాగాలను, వారి పోరాట పటిమను స్మరించుకున్నారు. దేశ సమగ్రత, సమగ్ర అభివృద్ధి సాధన కోసం ప్రతి ఒక్కరూ పునరంకితం కావాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్సై సాయి ప్రసన్నకుమార్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో సమాఖ్య అధ్యక్షురాలు జంగిలి మమత జెండాను ఎగురవేశారు. ఈ వేడుకల్లో ఏపీఎం సుధాకర్, వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు, పోలీస్ సిబ్బంది, స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాలను దిగ్విజయం చేశారు.

# విశిష్ట సేవలకు ఫార్మసిస్ట్ రమేష్‌కు సత్కారం



పరకాల ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): వైద్య రంగంలో విశిష్ట సేవలందిస్తున్న పరకాల ప్రభుత్వ ఆస్పత్రి గ్రేడ్–1 ఫార్మసిస్ట్ రమేష్‌కు 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఘన సత్కారం లభించింది. హనుమకొండ కలెక్టరేట్‌లో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ ఆయనను సన్మానించి అవార్డు అందజేశారు.

ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో రమేష్ చేస్తున్న కృషిని అధికారులు అభినందించారు. తన సేవలను గుర్తించి సత్కరించడం సంతోషంగా ఉందని రమేష్ పేర్కొంటూ, అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**మండల అధ్యక్షుడు కట్కం అశోక్ జెండా ఆవిష్కరణ**



మహాదేవపూర్: ఆగస్టు 15,(వుదయం ప్రతినిధి)మహాదేవపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కట్కం అశోక్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు అశోక్, జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన స్వాతంత్ర్య సమరయోధులకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కట్కం అశోక్ మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం కోసం మహనీయులు చేసిన త్యాగాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని,దేశ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు బహుమతిలను పంపిణీ చేశారు,ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ తిరుపతిరెడ్డి,కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు బందెల సత్యమ్మ, మాజీ ఎంపీటీసీ ఆకుతోట సుధాకర్,మైనారిటీ సెల్ అధ్యక్షుడు అశ్రర్ ఖురేసి,మాజీ సర్పంచ్ విలాస్ రావు, ఓబీసీ మండల అధ్యక్షుడు పోలు మొండయ్య, యూత్ అధ్యక్షుడు నగేష్ యాదవ్,మండల అధికార ప్రతినిధి బుర్రి శివరాజ్ ఉపసర్పంచ్ తుంగల శ్రీజ సంతోష్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు లేతకారి రాజబాబు, టౌన్ ప్రెసిడెంట్ నాయుమోదిన్,సీనియర్ నాయకులు వామన్ రావు, గుడాల శ్రీనివాస్,ఐత తిరుపతి రెడ్డి, చిటికెసి చక్రధర్, పూసాల హరీష్, జయంత్, ఉస్మాన్, వెంకటరమణ, తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కానిస్టేబుల్ ధనుంజయ్ కుటుంబానికి పరామర్శించిన వాకర్స్ సభ్యులు



హాసన్ పర్తి ఆగస్టు15 (వుదయం ప్రతినిధి): ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన హాసన్ పర్తి పోలీస్ కానిస్టేబుల్ పరుపెల్లి ధనుంజయ్ దశదినకర్మ లో భగీరథ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని ధనుంజయ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భగీరథ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కందుకూరి చంద్రమోహన్ మాట్లాడుతూ..., పరుపెల్లి ధనుంజయ్ తన పోలీసు వృత్తిలో ఎంతో మందికి ఆదర్శప్రాయంగా నిలిచిన గొప్ప వ్యక్తి అని, అదేవిధంగా భగీరథ వాకర్స్ అసోసియేషన్ లో సభ్యుడిగా ఉంటూ ఎంతో మందికి నడక మరియు వ్యాయామము మనిషి ఆరోగ్యంగా ఉండడానికి ఎంతో అవసరం అని తోటి వాకర్స్ తో ఎప్పుడూ నిరంతరంగా మాట్లాడుతూ ఉండే అతను ఈ రోజు వాకర్సు మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. వారి. కుటుంబ సభ్యులు దీప, కార్తీక్, హాసిని లకు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో భగీరథ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఇనుగాల పెద్దిరెడ్డి, సంగినేని రాంబాబు, పైడాకుల మైసయ్య, సంగినేని రమాదేవి, పైడాకుల సరోజన తదితరులు పాల్గొన్నారు.

# మహనీయుల త్యాగాలు వెలకట్టలేని



తొర్రూరు ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి):స్వాతంత్ర్యం సాధించడంలో ఎందరో మహనీయుల త్యాగాలు వెలకట్టలేని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి అన్నారు. తొర్రూరు డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ మండల, పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ లతో కలిసి రవీంద్ర చారి మాట్లాడుతూ స్వాతంత్ర్యం సాధించడంలో అనేకమంది మహనీయులు చేసిన త్యాగాలు మరువలేనివని అన్నారు. మహనీయుల ఆశయసాధన కోసం కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తొర్రూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, మడూరు సర్పంచ్ బంగారు రమేష్, ఏఎంసీ డైరెక్టర్లు కందాడి అచ్చిరెడ్డి, వెంకటాచారి, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేకల కుమార్,గంజి విజయపాల్ రెడ్డి, మంగళపల్లి రామచంద్రయ్య, చిత్తలూరి శ్రీనివాస్, జక్కా మహబూబ్ రెడ్డి, చెవిటి సుధాకర్, జటోత్ రవి నాయక్, జక్కుల రాంరెడ్డి, ముద్దం మహబూబ్ రెడ్డి, దొంగరి రేవతి శంకర్, వెంకట్ రెడ్డి, నల్లపు రాజు రాజేష్ యాదవ్, పింగిలి ఉష, బిజ్జాల అనిల్,మహేష్ యాదవ్, వల్లపు యాకయ్య, మహేశ్వరి,పంజా కల్పన,అనిత, యశోద,భవాని, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి, సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి కొండా సురేఖ.**

వరంగల్ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 15.దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి ఏ. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వరంగల్‌లో నిర్వహించిన వేడుకల్లో మంత్రి పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరులకు ఘన నివాళులు అర్పించారు.తెలంగాణ ప్రజల ఆకాంక్షలు, యువత బలిదానాలు, విద్యార్థుల పోరాటాల ఫలితంగా రాష్ట్రం సాధించుకున్నామని, అమరుల ఆశయాలకు అనుగుణంగా ప్రజా ప్రభుత్వం పాలన సాగిస్తోందని పేర్కొన్నారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా 99 రోజుల కార్యాచరణ ద్వారా సంక్షేమం, అభివృద్ధి, పారదర్శక పాలనకు ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు.రైతు సంక్షేమానికి పెద్దపీటరైతుల ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని మంత్రి తెలిపారు. వాతావరణ మార్పులు, ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని పంట మార్పిడి, ఆరుతడి పంటల సాగును ప్రోత్సహిస్తున్నామని చెప్పారు. జిల్లాలో సాధారణంగా 1,39,997 ఎకరాల్లో వరి సాగు జరుగుతుండగా, ఈ ఏడాది తక్కువ వర్షపాతం కారణంగా 51,045 ఎకరాల్లో మాత్రమే వరి సాగైందన్నారు. మిగిలిన భూముల్లో మొక్కజొన్న, పెసర తదితర ఆరుతడి పంటలను రైతులు సాగు చేస్తున్నారని తెలిపారు.రైతు బీమా కింద ఈ ఆర్థిక సంవత్సరంలో 242 మంది మృతిచెందిన రైతుల కుటుంబాలకు రూ. 12.10 కోట్ల ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు. ఫార్మర్ రిజిస్ట్రీలో భాగంగా జిల్లాలో 1,33,120 మంది రైతుల నమోదు పూర్తయిందన్నారు.ఆరు గ్యారంటీల అమలుకు ప్రాధాన్యంఅభయహస్తం ఆరు గ్యారంటీల ద్వారా ప్రజల సంక్షేమం, మహిళా సాధికారత, రైతుల అభ్యున్నతి, యువతకు ఉపాధి కల్పనకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతు భరోసా కింద 1,58,201 మంది రైతులకు 2,70,050 ఎకరాలకు రూ. 162.03 కోట్ల సహాయం అందిస్తున్నామని తెలిపారు.మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నామని, గృహజ్యోతి పథకం కింద 1,40,862 కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద జిల్లాలో 9,522 నిరుపేద కుటుంబాలకు ఇళ్లు మంజూరు చేయగా, 2,973 ఇళ్ల నిర్మాణం పూర్తైందని తెలిపారు. ఇప్పటివరకు రూ. 202.42 కోట్ల నిధులను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు.సాగునీరు, గ్రామీణాభివృద్ధిజిల్లాలో ఏడు చెక్‌డ్యామ్‌ల నిర్మాణానికి రూ. 63.48 కోట్ల నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. 13 మండలాల్లో 2,93,763 ఎకరాలకు సాగునీరు అందించేలా కార్యాచరణ రూపొందించామని చెప్పారు.గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా 17.44 లక్షల పనిదినాలు కల్పించి 70,527 మంది కూలీలకు రూ. 39.88 కోట్ల వేతనాలు చెల్లించామని వెల్లడించారు. మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజీ ద్వారా రూ. 148.80 కోట్ల రుణాలు



మంజూరు చేశామని తెలిపారు.మహిళలు, పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యంమహిళా సాధికారత కోసం ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాలను విస్తృతంగా అమలు చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మహిళా సంఘాల ద్వారా యూనిఫారాల తయారీ, క్యాంటీన్లు, చిన్న వ్యాపారాలకు రుణాలు వంటి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు.జిల్లాలో 919 అంగన్‌వాడీ కేంద్రాలను ప్రీ–స్కూల్స్‌గా అభివృద్ధి చేశామని, ఆరోగ్యలక్ష్మి ద్వారా గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. మహిళలు, బాలికల రక్షణపై మిషన్ శక్తి ద్వారా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు.వైద్య రంగంలో భారీ అభివృద్ధి

వరంగల్ హెల్త్ సిటీలో రూ. 1,371 కోట్లతో నిర్మిస్తున్న 2,100 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు 90 శాతం పూర్తయ్యాయని మంత్రి తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకం కింద జిల్లాలో 10,565 మందికి రూ. 56.06 కోట్ల వ్యయంతో వైద్య చికిత్స అందించామని చెప్పారు.విద్యకు ప్రత్యేక ప్రాధాన్యం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించేందుకు మిడ్‌డే మీల్స్, సీఎం బ్రేక్‌ఫాస్ట్ వంటి కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. జిల్లాలో 295 పాఠశాలల్లో 18,969 మంది విద్యార్థులకు ఉదయం అల్పాహారం అందిస్తున్నామని చెప్పారు.

అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా 458 ప్రభుత్వ పాఠశాలల్లో రూ. 10.45 కోట్లతో మౌలిక వసతులు కల్పించామని, జిల్లాలో మూడు యంగ్ ఇండియా సమీకృత గురుకులాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.

పరిశ్రమలు, మౌలిక వసతులపై దృష్టి

కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్క్ ద్వారా ఈ ప్రాంతంలో భారీగా ఉద్యోగావకాశాలు ఏర్పడనున్నాయని మంత్రి అన్నారు. పార్క్ కోసం 1,357 ఎకరాల భూమిని సేకరించి 866 మంది రైతులకు రూ. 145 కోట్ల పరిహారం చెల్లించామని తెలిపారు. వరంగల్ ఇన్నర్ రింగ్ రోడ్డుకు రూ. 319 కోట్ల పరిపాలనా అనుమతి లభించిందని, ఆధునిక బస్‌స్టేషన్ నిర్మాణానికి రూ. 125 కోట్లు మంజూరు కాగా పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. వరంగల్ ఎయిర్‌పోర్టు రన్‌వే విస్తరణకు 253 ఎకరాల భూమిని సేకరించి ఎయిర్‌పోర్టు అథారిటీకి అప్పగించామని తెలిపారు.ఎన్ హెచ్–163–జి నిర్మాణానికి భూసేకరణ ప్రక్రియలో నిర్వాసితులకు పరిహారం చెల్లించామని, జిల్లాలో రహదారులు, రైల్వే ఓవర్ బ్రిడ్జిలు తదితర మౌలిక వసతుల అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.పచ్చదనం, పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం 2026 వన మహోత్సవంలో భాగంగా జిల్లాలో 25.51 లక్షల మొక్కలు నాటే లక్ష్యానికి గాను ఇప్పటివరకు 11.50 లక్షలకు పైగా మొక్కలు నాటామని మంత్రి తెలిపారు. పాకాల ప్రాంతాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేందుకు సీతాకోకచిలుకల వనం, పిల్లల ఆటస్థలం, బోటింగ్, పాత్‌వేలు, క్యాంటీన్ తదితర సౌకర్యాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.పరిశుభ్రమైన వరంగల్ నిర్మాణంలో భాగంగా ఘన వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణకు చర్యలు చేపడుతున్నామని, బయోమైనింగ్, బయోమెథనైజేషన్ పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. డ్రగ్స్‌పై ఉక్కుపాదంయువత డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. డ్రగ్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని, ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు ప్రభుత్వానికి సహకరించి వరంగల్ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కోరారు. ప్రజల సంక్షేమం, జిల్లాలో సమగ్ర అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణ, శాంతిభద్రతలకు సమాన ప్రాధాన్యత ఇస్తూ వరంగల్ జిల్లాను అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

# ఉత్తమ సేవలకు అవార్డు అందుకున్న మహాదేవపూర్ అధికారులు



మహాదేవపూర్: ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి):80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మహాదేవపూర్ మండలంలో వివిధ శాఖల అధికారులు విధులు నిర్వర్తిస్తూ ఉత్తమ సేవలు అందించినందుకు ఈ గౌరవం దక్కింది. దానిలో భాగంగా మహాదేవపూర్ మండలంలో ఇరిగేషన్ శాఖలో ఏ.ఈ,గా విధులు నిర్వహించే మెరుగు రవికుమార్, మహిళా సమైక్య సంఘం ఏ.పీ.ఎం కరెంగుల రాజన్న, మహాదేవపూర్ సిడిపిఓ రాధికా రెడ్డి, వ్యవసాయ శాఖ ఏడిఏ శ్రీ పాల్, అంబటిపల్లి పీహెచ్సీలో ఎం.పి.హెచ్. ఏ. (ఎం)గా విధులు నిర్వహించే కె.సత్యనారాయణ, మహాదేవపూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించే కానిస్టేబుల్ ఏ.అవినాష్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్ గా విధులు నిర్వహించే ఎండి,అబ్దుల్ ఘనీ,రెవెన్యూ శాఖలో జూనియర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహించే చిలుముల రాజబాబు,తోపాటు పలువురు అధికారులు అంకితభావంతో తమ విధుల పట్ల ఉత్తమ సేవలు అందించినందుకు శనివారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించే స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ప్రభుత్వ విప్ యెన్నం శ్రీనివాస్ రెడ్డి తోపాటు భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావంతో బాధ్యతాయుతంగా సేవలందించినందుకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా శాఖల వారిగా అధికారులు, సిబ్బంది, బంధువులు, స్నేహితులు అభినందించారు.

# కొండకల్‌లో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

- విద్యార్థుల ప్రతిభకు ప్రోత్సాహం.. నగదు బహుమతులు అందజేత
- పదో తరగతి టాపర్లకు రూ.10, రూ.7, రూ.5 వేల బహుమతులు
- కొండకల్ విద్యార్థులకు ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం
- విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలి: గుత్తి నాగమణి ఆనంద్




శంకర్ పల్లి ఆగస్టు 15 (వుదయం) శంకర్‌పల్లి మండల పరిధిలోని కొండకల్ గ్రామంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ఉత్తీర్ణులైన మొదటి ముగ్గురు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ప్రోత్సహించే ఉద్దేశంతో కొండకల్ గ్రామ 6వ వార్డు సభ్యులు గుత్తి నాగమణి ఆనంద్ నగదు బహుమతులతో పాటు పాఠ్య పుస్తకాలను అందజేశారు. మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.10 వేల నగదు బహుమతి, రెండో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.7 వేల బహుమతి, మూడో స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ.5 వేల నగదు బహుమతి అందించారు. ఈ సందర్భంగా గుత్తి నాగమణి ఆనంద్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తుకు విద్య ఎంతో ముఖ్యమని అన్నారు. తాను చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య శిష్యరికంలో పనిచేస్తున్నానని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తమ గ్రామం, పాఠశాల, తల్లిదండ్రుల పేర్లను నిలబెట్టాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో పోటీ తత్వాన్ని పెంపొందించడంతో పాటు ప్రతిభను ప్రోత్సహించేందుకు తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు. అలాగే 9వ వార్డు సభ్యురాలు జ్యోత్స్న గణేష్ విద్యార్థులను ప్రోత్సహించేలా కీలక ప్రకటన చేశారు. వచ్చే విద్యా సంవత్సరంలో పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచే విద్యార్థులకు మొదటి బహుమతిగా రూ.25 వేలు, రెండో బహుమతిగా రూ.10 వేలు, మూడో బహుమతిగా రూ.5 వేలు అందజేస్తానని ప్రకటించారు. విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలని సూచించారు. సర్పంచ్ శేఖర్, ఉపసర్పంచ్ సీతారాం రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. గ్రామంలోని విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రజాప్రతినిధులుగా తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. ప్రతిభ కనబరిచే విద్యార్థులను ప్రోత్సహించేందుకు మొదటి, రెండో, మూడో స్థానాల్లో నిలిచే వారికి బహుమతులు అందించేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్యార్థులను ప్రోత్సహించేందుకు గ్రామ ప్రజాప్రతినిధులు ముందుకు రావడం పట్ల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రోత్సాహకాలు విద్యార్థుల్లో మరింత ఉత్సాహాన్ని నింపుతాయని అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన వివిధ కళా, సాంస్కృతిక నృత్యాలు అందరినీ ఆకట్టుకున్నాయి. దేశభక్తి నినాదాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో కొండకల్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఉత్సాహభరితంగా ముగిశాయి.

## .చందిప్ప గ్రామంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...



శంకర్ పల్లి ఆగస్టు 15(వుదయం)
శంకర్ పల్లి మండల కేంద్రంలోనీ చందిప్ప గ్రామంలో 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు గ్రామ. సర్పంచ్ మాధోల్ల మల్లికార్జున్, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, యూత్ సంఘాల నాయకులు సమక్షంలో అత్యంత వైభవంగా నిర్వహించరూ. జెండా పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు స్వీట్స్,మిఠాయిలు,పంచారు. అనంతరం దేశం కోసం పోరాటం చేసిన నాయకులను ఉపన్యాసాల ద్వారా కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ పాలక వర్గం,యువజన సంఘాల నాయకులు, గ్రామ పెద్దలు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

## .80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు

### .కడమంచి ముత్తయ్య ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు



శంకర్ పల్లి ఆగస్టు 15 (వుదయం)కడమంచి ముత్తయ్య, సలహాదారులు చి. శంకర్, ఎస్. పోతయ్య, ఎస్. నరసింహ, అధ్యక్షులు వి. పందు, ఏ. దుర్గేష్, ట్రెజరర్ కె. చందర్, చి. కిషోర్ తదితరులు దేశ ప్రజలకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, దేశ ఐక్యత, సమగ్రత, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. భారతదేశం మరింత అభివృద్ధి సాధించి ప్రపంచంలో అగ్రగామిగా నిలవాలని, ప్రజలందరూ సుఖసంతోషాలతో, సౌభ్రాతృత్వంతో జీవించాలని కోరుకుంటూ హృదయపూర్వక స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.కడమంచి ముత్తయ్య, సలహాదారులు చి. శంకర్, ఎస్. పోతయ్య, ఎస్. నరసింహ, అధ్యక్షులు వి. పందు, ఏ. దుర్గేష్, ట్రెజరర్ కె. చందర్, చి. కిషోర్ తదితరుల తరపున దేశ ప్రజలందరికీ 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు.

# పావన్ కుమార్‌కు బెస్ట్ కెమిస్ట్ అవార్డు



శంకర్‌పల్లి ఆగస్టు 15 (వుదయం)
శంకర్‌పల్లి పట్టణానికి చెందిన పావన్ మెడికల్ జనరల్ అండ్ స్టోర్స్ నిర్వాహకుడు వై. పావన్ కుమార్‌కు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బెస్ట్ కెమిస్ట్ అవార్డు లభించింది. ఆగస్టు 15న నిర్వహించిన కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ ప్రశంసా పత్రాన్ని అందజేశారు.
వెజిటబుల్ మార్కెట్ రోడ్డులో పావన్ మెడికల్ జనరల్ అండ్ స్టోర్స్‌ను నిర్వహిస్తూ ప్రజలకు అవసరమైన మందులను అందుబాటులో ఉంచుతున్నందుకు గుర్తింపుగా ఈ అవార్డును అందించినట్లు ప్రశంసా పత్రంలో పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఈ గౌరవం దక్కడం పట్ల పావన్ కుమార్ సంతోషం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో నాలుగుసార్లు స్థానం పొందిన డాక్టర్ పెండెం కృష్ణ కుమార్, ఏఐఓసీడీ కార్యవర్గ సభ్యులు, టీజీడీఏ కోశాధికారి తదితరులు పాల్గొన్నారు. కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ రంగంలో సేవలందిస్తున్న వారిని ప్రోత్సహించేందుకు ఇలాంటి గుర్తింపులు ఉపయోగపడతాయని నిర్వాహకులు తెలిపారు.
ఈ సందర్భంగా పావన్ కుమార్‌కు పలువురు అభినందనలు తెలిపారు.:::

# అయ్యప్పరెడ్డిగూడ ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

.ముఖ్య అతిథిగా హాజరైన నందమూరి జానకిరామ్ ట్రస్ట్ చైర్ పర్సన్ నందమూరి దీపిక




శంకర్‌పల్లి ఆగస్టు 15 (వుదయం) శంకర్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్పరెడ్డి గూడలో గల ప్రాథమిక పాఠశాల,
ఎంపి ఎహ్ఎస్ ఉర్దూ మీడియంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నందమూరి జానకి రామ్ ట్రస్ట్ చైర్మన్ నంద మూరి దీపిక హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. ప్రధాన ఉపాధ్యాయులు సదాలక్ష్మి పాఠశాలలోని పలు అభివృద్ధి కార్యక్రమాల సమస్యల గురించి దీపికను కోరగా, ఆమె స్పందిస్తూ ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చెయ్యడంలో తాను ముందుంటానని, విద్యార్థులు కూడా దేశభక్తిని కల్గి ఉండాలని హితవు పలికారు. ఉర్దూ మీడియం ప్రధాన ఉపాధ్యాయులు నౌషీన్ సుల్తానా మాట్లాడుతూ నందమూరి దీపికకి తమ పాఠశాల అభివృద్ధి గురించి తన వంతు సహాయం చెయ్యాలని కోరగా ఉర్దూ మీడియం 2026-27 గాను 8వ తరగతి నుండి 9వ తరగతిగా పర్మిషన్ పొందినందుకు తాను పాఠశాలకు కావాల్సిన మౌలిక సదుపాయాలను కల్పిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులకు దీపిక మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎండి. తాహేర్ అలీ, సునీత, అర్షియా, సాలెహా, శైనాజ్, రజిత పాల్గొన్నారు.

## ఆలయంలో అమానుషం.. మైనర్ బాలికపై అర్చకుడి అఘాయిత్యం



రామచంద్రాపురం,ఆగస్టు 15 (వుదయం)దైవ సన్నిధిలో మైనర్ బాలికపై అర్చకుడు లైంగిక దాడికి పాల్పడిన ఘటన రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో తీవ్ర కలకలం రేపింది. భక్తులు పవిత్రంగా భావించే ఆలయంలోనే ఈ ఘటన చోటుచేసుకోవడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.
పోలీసుల వివరాల ప్రకారం..
రామచంద్రాపురం ప్రాంతంలోని ఓ ఆలయంలో సాయన్న అనే వృద్ధుడు అర్చకుడిగా విధులు నిర్వహిస్తున్నాడు. శుక్రవారం ఆలయానికి వచ్చిన మైనర్ బాలికను ఎవరూ గమనించని సమయంలో లోపలికి తీసుకెళ్లి, బయట నుంచి తాళం వేసినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం బాలికపై లైంగిక దాడికి పాల్పడినట్లు ఆరోపణలు ఉన్నాయి.

**రోదనలు విని..**

ఆలయంలోపలి నుంచి బాలిక రోదనలు వినిపించడంతో స్థానికులకు అనుమానం వచ్చింది. వెంటనే వారు ఆలయం వద్దకు చేరుకుని పరిశీలించగా విషయం వెలుగులోకి వచ్చింది. నిందితుడిని స్థానికులు పట్టుకుని పోలీసులకు సమాచారం అందించారు. దీంతో పోలీసులు అక్కడికి చేరుకుని సాయన్నను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

**పోక్సో కేసు నమోదు**

బాధిత బాలికను వైద్య పరీక్షల నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు పోక్సో చట్టంతో పాటు సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఘటనకు సంబంధించిన వివరాలను సేకరిస్తున్నామని పేర్కొన్నారు. ఆలయంలో జరిగిన ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ నిందితుడిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రావుస్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




శేర్లింగంపల్లి ఆగస్టు 15 (వుదయం) శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని గుల్మోహన్ పార్క్ లో గల రాబోస్ ఇంటర్నేషనల్ స్కూల్లో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ప్రభాకర్ రావు ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన మార్చ్ ఫాస్ట్ జాతీయ జెండాకు సమర్పించిన గౌరవ వందనం పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆదర్శవంతమైన జీవితాన్ని గడపాలని మనకి వచ్చిన ఈ స్వాతంత్రాన్ని అందరూ ఆస్వాదించాలని ఆయన ఆకాంక్షించారు. ప్రతి పిల్లలు భావిభారత పౌరులుగా ఎదిగి గాంధీ గారు కన్నా కళలను నిజం చేయాలని కంకణం కట్టుకోవాలని ఆయన సూచించారు. ఎందరో స్వాతంత్రంలో పాల్గొని వాళ్ళ ప్రాణాలు పడంగా పెట్టి సాధించుకున్న ఈ స్వాతంత్రాన్ని మనమందరం గుర్తుకు తెచ్చుకొని ముందడుగు వేయాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటపాటలు అందరిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# దేశ సమైక్యత సమగ్రతకు ప్రతి ఒక్కరూ పాటుపడాలి

-తెలంగాణ రాష్ట్ర సగర సంఘం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర




శేర్లింగంపల్లి ఆగస్టు 15 (వుదయం) ఎందరో మహానుభావులు తమ ప్రాణాలను పణంగా పెట్టి సాధించుకున్న స్వాతంత్ర ఫలాలను అందరూ అందుకోవాలని రాష్ట్ర సగర సంగం అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర తెలియజేశారు. శే లింగంపల్లి నియోజకవర్గంలోని గుల్మోహన్ పార్క్ లో గల నేతాజీ నగర్ కమ్యూనిటీ హాల్ మరియు గచ్చిబౌలి లోని అంజయ్య నగర్ సగరసంగ ఆవరణలో జరిగిన జెండా వందన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఈ స్వాతంత్ర ఫలాలను అందుకోవాలని ఇది ప్రతి ఒక్కరి ప్రాథమిక హక్కుగా ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని ఆయన కోరారు. ఈ దేశం భిన్నత్వంలో ఏకత్వంగా అందరికీ సమాన హక్కులు కల్పించడం జరిగిందని దాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని ఆయన తెలిపారు. రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కుల కు భంగ గలగకుండా ప్రతి ఒక్కరూ ముందడుగు వేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సగర సంగం సభ్యులు ,నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పీర్జాదిగూడ లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు




మేడిపల్లి వుదయం ప్రతినిధి ఆగస్టు 15. బోడుప్పల్ సర్కిల్ లోని పీర్జాదిగూడ 10వ డివిజన్ లో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ 10 వ డివిజన్ అధ్యక్షులు బండి శ్రీరాములు గౌడ్ ఆధ్వర్యంలో పార్వతి నగర్ కాలనీలో పార్క్ స్థలంలో ఏర్పాటు చేసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం కనుల పండుగగా జరిగింది, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోడుప్పల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శైలజ హాజరయ్యారు, ఈ సందర్భంగా బండి శ్రీరాములు గౌడ్ మాట్లాడుతూ.....భారత స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటా..... . వారు కలలుగన్న స్వేచ్ఛ, సమానత్వం, అభివృద్ధి సమాజ నిర్మాణం కోసం మనమంతా ఐక్యంగా ముందుకు సాగుదాం అన్నారు,దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలే మనకు స్ఫూర్తి అని అన్నారు, అనంతరం బండి శ్రీరాములు గౌడ్ కాలనీవాసుల, బోడుప్పల్ సర్కిల్ మున్సిపల్ అధికారుల సమక్షంలో జెండాను ఆవిష్కరించారు, అలాగే ఈ జెండా పండుగలో ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసిన పీర్జాదిగూడ పార్వతి నగర్ కాలనీ కుటుంబ సభ్యులు పెద్దలు మహిళలు యువతీ యువకులు, చిన్నారులందరికీ మరియు మున్సిపల్ సిబ్బందికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బోడుప్పల్ సర్కిల్ మున్సిపల్ అధికారులు, పార్వతి నగర్ కాలనీవాసులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రోగుల ఎదురుచూపులు

- జెండా పండుగ వేళ.. అత్యవసర సేవలకు ఆటంకమా?
- వరంగల్ జిల్లా నర్సంపేట వుదయం ప్రతినిధి ఆగస్టు 15.
- నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, రైతులకు ఇబ్బందులు -- స్పందించాలని ప్రజల విజ్ఞప్తి



నర్సంపేట: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు నిర్వహించడం ఆనవాయితీ. అయితే అత్యవసర వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రుల్లో మాత్రం రోగుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా చూడాల్సిన అవసరం ఉంది.నర్సంపేట ప్రభుత్వ వైద్య కళాశాల, ఆసుపత్రిలో ఆగస్టు 15న నిర్వహించిన కార్యక్రమం సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన కొంతమంది రోగులు, వారి సహాయకులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు స్థానికులు పేర్కొంటున్నారు. ముఖ్యంగా అత్యవసర వైద్యం అవసరమైన రోగులతో పాటు గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన రైతులు కూడా ఆసుపత్రిలో ఎక్కువ సమయం వేచి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు, సాగునీటి సమస్యల నేపథ్యంలో రైతులకు వ్యవసాయ పనులకు అందుబాటులో ఉన్న సమయం ఎంతో విలువైనదని స్థానికులు చెబుతున్నారు. ఇలాంటి సమయంలో వైద్య సేవల కోసం ఆసుపత్రికి వచ్చిన వారికి అవసరమైన సేవలు సకాలంలో అందకపోతే వారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని పేర్కొంటున్నారు.జాతీయ పండుగ కార్యక్రమాలకు గౌరవం ఇస్తూనే అత్యవసర వైద్య సేవలు నిరంతరాయంగా కొనసాగడం అత్యంత ముఖ్యమని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు తమ సమస్యలను చెప్పుకునేందుకు సంబంధిత అధికారులు అందుబాటులో ఉండేలా తగిన ఏర్పాట్లు చేయాలని కోరుతున్నారు.ఈ అంశంపై జిల్లా కలెక్టర్, వైద్య ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించి, ప్రభుత్వ ఆసుపత్రుల్లో జాతీయ పండుగ కార్యక్రమాల నిర్వహణ సమయంలోనూ అత్యవసర వైద్య సేవలకు ఎలాంటి ఆటంకం కలగకుండా స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేయాలని నర్సంపేట పరిసర ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.రోగుల ప్రాణాలు, ప్రజల సమయం విలువైనవని గుర్తించి ఇలాంటి పరిస్థితులు భవిష్యత్తులో పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# భారతీయ జీవిత బీమా సంస్థ 2 ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## - బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఆర్ లక్ష్మా



నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 15 : నల్గొండ జిల్లా భారతీయ జీవిత బీమా సంస్థ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. సీనియర్ బ్రాంచ్ మేనేజర్ శ్రీ ఆర్ లక్ష్మా జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగా భారతదేశం స్వాతంత్రం సాధించి ప్రగతి పథంలో దూసుకెళుతున్నదని, వారి ఆశయాలను నెరవేర్చే క్రమంలో ప్రతి పౌరుడు క్రమశిక్షణతో తమ విధులను నిర్వర్తించి దేశ ప్రగతికి తోడ్పడాలని సూచించారు.

ప్రభుత్వం దేశాభివృద్ధి కోసం చేస్తున్నటువంటి కార్యక్రమాలకు భారతీయ జీవిత బీమా సంస్థ ఆర్థిక చేయూతనిస్తూ దేశ ప్రగతిలో తన వంతు పాత్రను పోషిస్తున్నదని, పౌరుల యొక్క కుటుంబ పెద్దలను పోగొట్టుకున్న సందర్భంగా వారు చేసిన భీమా ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా వెన్నంటి ఉంటున్నట్లు తెలిపారు. జీవిత బీమా సంస్థ అభివృద్ధికి ఉద్యోగులు, ఏజెంట్ మిత్రులు చేస్తున్న సేవ అన్నిర్వచనీయమని, తెలిపారు. జీవిత బీమా సంస్థలో వస్తున్నటువంటి డిజిటల్ మార్పులకు అనుగుణంగా పాలసీదారులను చైతన్యవంతం చేయాల్సిందిగా ఈ సందర్భంగా ఏజెంట్ మిత్రులను వారు కోరడం జరిగినది.

ఈ కార్యక్రమంలో సంస్థలోని ఉద్యోగులు మరియు ఏజెంట్లు ఈ సందర్భంగా మాట్లాడుతూ జీవిత బీమా సంస్థ ప్రపంచ స్థాయిలో ఒక అగ్రగణ్యమైన ఆర్థిక సంస్థగా ఉంటూ, ప్రజలకు ఎల్లప్పుడూ ఆర్థిక భరోసా ఇస్తున్నదని కావున ప్రతి ఒక్క పౌరుడు జీవిత బీమా సంస్థలో కనీస ఒక్క పాలసీనైనా

తీసుకునే విధంగా ప్రజలను చైతన్యవంతులను చేయాల్సిన బాధ్యత తమపై ఉన్నదని చెప్పారు.

ప్రతి ఒక్క కుటుంబము ఆర్థికంగా బలంగా ఉన్నప్పుడే దేశము బలంగా ఉంటుందని దీనికై ప్రతి ఒక్కరి బాధ్యతగా జీవిత బీమా సంస్థను పటిష్టం చేయాల్సిందిగా కోరారు ఈ కార్యక్రమంలో ఏజెంట్లు కార్యవర్గ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# కోదాడ కోర్టులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కోదాడ ఆగస్టు 15(వుదయం) : కోదాడ: కోదాడ పట్టణంలోని కోర్టు ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. సీనియర్ సివిల్ జడ్జి కె. సురేష్ ముఖ్య అతిథిగా హాజరై, జూనియర్ సివిల్ జడ్జిలు భవ్య, ఉమార్‌లతో కలిసి మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా న్యాయమూర్తులు మాట్లాడుతూ.. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగాలు చేసిన మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు స్వేచ్ఛా వాయువులు పీలుస్తూ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలు, ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు సాగాలని, రాజ్యాంగ విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గట్ల నరసింహారావు, సెక్రటరీ రామకృష్ణ, కె.వి. రావు, సీనియర్ న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

# మోకాళ్ల నొప్పి అనేది వయసు పైబడటంలో ఒక సాధారణ సమస్య

## డాక్టర్ తాటికొండ సాయి దినేష్





నల్గొండ జిల్లా వుదయం వార్త ప్రతినిధి ఆగస్టు 15 : నల్గొండ పట్టణ కేంద్రంలో వెంకటేశ్వర రెస్టారెంట్లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో సికింద్రాబాద్‌లోని యశోద హాస్పిటల్‌లో కన్సల్టెంట్ ఆర్థోపెడిక్ సర్జన్‌గా తాటికొండ డాక్టర్ సాయి దినేష్ మాట్లాడుతూ నేను ఆర్థోస్కోపీ, స్పోర్ట్స్ మెడిసిన్, జాయింట్ రీప్లేస్‌మెంట్ మరియు ట్రామా సర్జరీలో నైపుణ్యం సాధించాను.

ఈ రోజు నేను చాలా సాధారణమైన సమస్య అయిన మోకాలి ఆస్టియో ఆర్థరైటిస్ గురించి మాట్లాడాలనుకుంటున్నాను. ఇది ప్రాథమికంగా మోకాలి కీలు అరిగిపోవడం వల్ల వస్తుంది. మోకాళ్ల నొప్పి అనేది వయసు పైబడటంలో ఒక సాధారణ భాగమని మనం తరచుగా అనుకుంటాము. 'సరేలే, నాకు వయసు పైబడుతోంది, కాబట్టి మోకాళ్ల నొప్పి రావడం సహజమే' అని అనుకుంటూ మనం దానిని పట్టించుకోకుండా ఉంటాము. కానీ మోకాళ్ల ఆస్టియో ఆర్థరైటిస్ కేవలం నొప్పికి సంబంధించిన సమస్య మాత్రమే కాదు. ఇది క్రమంగా మన కదలికల స్వేచ్ఛను హరించివేసే ఒక పరిస్థితి. మొదట్లో, మెట్లు ఎక్కడం కష్టమవుతుంది.

తర్వాత, ఎక్కువ దూరం నడవడం ఒక పోరాటంగా మారుతుంది. కుర్చీలోంచి లేవడం ఇబ్బందిగా మారుతుంది. నేలపై కూర్చోవడం, గుడికి వెళ్లడం, షాపింగ్ చేయడం, లేదా ప్రయాణం చేయడం---సాధారణమైన, రోజువారీ పనులు కూడా కష్టంగా అనిపించడం మొదలవుతాయి. చివరికి, 'నేను ఎక్కడికి వెళ్లాలనుకున్నా...' అనే దశకు చేరుకుంటుంది... ఇతరులపై ఆధారపడాలనే భావన కలుగుతుంది. అందుకే మోకాళ్ల ఆస్టియో ఆర్థరైటిస్‌ను కేవలం నొప్పిగా మాత్రమే చూడకూడదు. ఇది క్రమంగా ఒక వ్యక్తి యొక్క స్వాతంత్ర్యాన్ని హరించివేయగల వ్యాధి. అయితే, ఇక్కడ ఒక ముఖ్యమైన సందేశం ఉంది. మోకాళ్ల ఆస్టియో ఆర్థరైటిస్ వచ్చినంత మాత్రాన జీవితాంతం నొప్పితోనే గడపాలని కాదు. తొలి దశలలో, బరువు నిర్వహణ, వ్యాయామం, ఫిజియోథెరపీ, మందులు మరియు ఇతర తగిన చికిత్సల ద్వారా నొప్పిని అదుపులో ఉంచి, మోకాలి పనితీరును కాపాడుకోవచ్చు. తీవ్రమైన నొప్పిని అనుభవిస్తున్న ప్రతి రోగికి శస్త్రచికిత్స అవసరం లేదు. అదేవిధంగా, తీవ్రమైన ఆర్థరైటిస్ ఉన్న రోగి శస్త్రచికిత్సను సంవత్సరాల తరబడి వాయిదా వేయాల్సిన అవసరం లేదు. చికిత్స నిర్ణయాలు రోగి యొక్క నిర్దిష్ట పరిస్థితిపై ఆధారపడి ఉండాలి. కొంతమంది రోగులకు సంప్రదాయ చికిత్స సరిపోతుంది. కొన్ని ఎంపిక చేసిన సందర్భాలలో, ఇంజెక్షన్లు లేదా ఇతర నొప్పి నివారణ పద్ధతులు సహాయపడతాయి. ఆర్థరైటిస్ తీవ్రంగా ఉండి, నొప్పి రోజువారీ జీవితాన్ని గణనీయంగా ప్రభావితం చేస్తే మీరు సరైన సమయంలో మోకాలి మార్పిడిని పరిగణించవచ్చు.

# సమీకృత కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## కలెక్టర్ పవార్ చేతుల మీదుగా జాతీయ జెండా ఆవిష్కరణ



సూర్యాపేట, ఆగస్టు 15: వుదయం ప్రతినిది : సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా స్వాతంత్ర్య సమరయోధులకు పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ జెండాను ఆవిష్కరించారు. జాతీయ గీతం, తెలంగాణ రాష్ట్ర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

తదుపరి పాఠశాల విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, ఇంచార్జ్ పరిపాలనాధికారి రమాదేవి తో పాటు జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# చర్ల మండల టాపర్‌కు 5 వేల నగదు ప్రోత్సాహకం



చర్ల, ఆగస్టు 15: (వుదయం ప్రతినిధి) గత ఏడాది నిర్వహించిన పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో చర్ల మండల టాపర్‌గా నిలిచిన జెడ్పీహెచ్ఎస్ తేగడ పాఠశాల విద్యార్థిని ఎస్.డి. ఖైరున్నిషాకు స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 5 వేల నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. సువిధ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, కాలిఫోర్నియా, సువిధ వికాస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నగదు ప్రోత్సాహకాన్ని అందించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తున్న ఫౌండేషన్ల సేవలు అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

ఈ సందర్భంగా సువిధ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, కాలిఫోర్నియా చైర్మన్ వెంపటి భాస్కరరావు, సువిధ వికాస్ ఫౌండేషన్ చైర్మన్ అమర్నేని మన్మధరావు, ఫౌండేషన్ సభ్యులకు పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థులను ప్రోత్సహిస్తూ విద్యారంగానికి తమ వంతు సహకారం అందిస్తున్న ఫౌండేషన్ల సేవలు ప్రశంసనీయమని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంచి ఉన్నత లక్ష్యాల సాధనకు ప్రేరణగా నిలుస్తాయని ఉపాధ్యాయులు పేర్కొన్నారు.

# అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ ఆధ్వర్యంలో 80 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## ఏ డి ఈ కట్కూరి శ్రీనివాస్ రెడ్డి



నల్గొండ జిల్లా (వుదయం ప్రతినిధి ) : ఆగస్టు 15 నల్లగొండ పట్టణ కేంద్రంలో హైదరాబాద్ రోడ్డు వైపు ఉన్న అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ ట్రాన్స్ఫర్ నలగొండ కార్యాలయం నందు 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీరింగ్ ట్రాన్స్ ఫార్మ్స్ అధికారి కట్కూరి శ్రీనివాస్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించి ఆనాటి స్వాతంత్రం ఉద్యమంలో పోరాడిన మహనీయులను గురించి మాట్లాడుతూ ఎంతోమంది త్యాగ ఫలితమే నేడు మనం ఈ స్వాతంత్రం దినోత్సవం అనుభవిస్తున్నామని ప్రతి ఒక్కరు దేశం కోసం పోరాడిన వీరులను ఈరోజు గుర్తు చేసుకునే రోజు అని వారికి గుర్తు చేశారు

ఆనాడు స్వాతంత్ర కోసం ప్రతి ఒక్కరూ ఉద్యమంలో పాల్గొని బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన ఘనత మన భారతీయులదని అందులో ముఖ్యంగా మన తెలుగువారు ఎంతో పోరాడి స్వాతంత్ర ఉద్యమంలో మన ప్రాంతం భాష నినాదం యావత్ దేశమంతా వ్యాపించిందని మహనీయులను గుర్తు చేసుకుంటూ ఈరోజు స్వాతంత్ర దినోత్సవం యావత్ దేశమంతా అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నామని అదేవిధంగా మన భారతీయులు ప్రతి ఒక్క దేశంలో ఈరోజు మన దేశం స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయులను గుర్తు చేసుకుంటూ ఉంటారని వారి మాటల్లో తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు డి ఈ ప్రభాకర్ ఏడీఈ సతీష్ ఏఈ శ్రీధర్ రెడ్డి వెంకటేష్ రెడ్డి వెంకటేశ్వర్లు రమేష్ కుమార్ కార్యవర్గ సిబ్బంది రాజు సమ్మిరెడ్డి భీమా అర్జున్ రెడ్డి రమేష్ కుమార్ పాండు రమేష్ రెడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## సింగరేణి కొత్తగూడెం ఏరియాలో పలుచోట్ల జాతీయ జెండా ఆవిష్కరించిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి)80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని పీవీకే-5 షాఫ్ట్ మైన్స్, వీకే కోల్ మైన్స్, ఏజెంట్ కార్యాలయం, ఏరియా వర్క్‌షాప్, వివిధ విభాగాలతో పాటు రుద్రంపూర్, న్యూ ఏరియా, గౌతమ్‌పూర్ కాలనీలు, 4 ఇంక్లైన్ తదితర ప్రాంతాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమాల్లో ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్ ముఖ్యఅతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కొత్తగూడెం ఏరియా జీఎం కార్యాలయంలో జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. జయశంకర్ గ్రౌండ్‌లో నిర్వహించిన ఉత్తమ ఉద్యోగుల సన్మాన కార్యక్రమం, పాఠశాల విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఎం.డి. రజాక్ మాట్లాడుతూ ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ డా. బి. జనక్ ప్రసాద్ నాయకత్వంలో, ఆయన సూచనలకు అనుగుణంగా సింగరేణి కొత్తగూడెం ఏరియా అభివృద్ధికి ఐఎన్టీయూసీ కృషి చేస్తోందన్నారు. ఉద్యోగులకు ఎలాంటి అవసరం వచ్చినా అండగా నిలిచి సహాయ సహకారాలు అందించడంలో యూనియన్ ముందుంటుందని తెలిపారు.

సింగరేణి సంస్థకు రావాల్సిన తాడిచర్ల కోల్ బ్లాక్, మణుగూరు డీప్‌సైడ్ బ్లాక్‌లను సింగరేణికి కేటాయించేలా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి, మంత్రులు, ఢిల్లీలోని జాతీయ నాయకులతో డా. బి. జనక్ ప్రసాద్ చర్చలు జరిపి కృషి చేశారని రజాక్ తెలిపారు. సింగరేణి అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం ఐఎన్టీయూసీ నిరంతరం పనిచేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమాల్లో సెంట్రల్, బ్రాంచ్ కమిటీ సభ్యులు ఎం. కొమరయ్య, పోశం శ్రీనివాస్, విప్లవ్ కుమార్, భీముడు, కాసర్ల సమ్మయ్య, ఫిట్ కార్యదర్శులు గోపు కుమారస్వామి, చిలక రాజయ్య, ఎం.డి. సత్తార్ పాషా, ఈ. మోహన్ రెడ్డి, సీహెచ్. సాగర్, డి. శంకర్ బాబు, మల్లికార్జున్ రావు, సహాయ కార్యదర్శులు భాను కమల్, జల్లి కిరణ్, భరత్, కె. నాగేశ్వరరావు, ఖాజా పాషా, చందులాల్, బొజ్జ వెంకటస్వామి, సుబ్రహ్మణ్యం, కొప్పుల కుమార్, క్రాంతి కుమార్, రాజశేఖర్, ఎం.డి. సవీర్, లగ్గాల అజయ్, చందు బూన్, మేకల గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ నాయకులు జానీ పాషా, కొలిపాక సత్యనారాయణ, రుక్మిణి, అనూష, అబ్బులు, సుబ్బారెడ్డి, డాక్టర్ కరుణాకర్, కాంపల్లి శ్రీనివాస్, గులాం, యాకూబ్ పాషా, జునేద్ పాషా, ఫాతిమా రజాక్, సందీప్, రాము, అమృతరావు, పల్లి ప్రణయ్, పరమానందం, తేజ, ధరతి భవాని, ఝాన్సీరాణి తదితరులు పాల్గొన్నారు.

అలాగే ఐఎన్టీయూసీ నాయకులు ఎస్కే రియాజ్, చిప్ప నరేష్, రాంధాని, లక్పతి, సుందర్ రాజ్, రవికుమార్, అల్తాఫ్, రాజ్‌కుమార్, నాయకులు ఓదెల శంకర్, విజయ్, శ్రీనివాస్, రవీందర్‌తో పాటు సెంట్రల్ కమిటీ, బ్రాంచ్ కమిటీ నాయకులు, ఫిట్ కార్యదర్శులు, వివిధ కమిటీల నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేశారు.

# ఆర్డీఓ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



కోదాడ ఆగస్టు 15(వుదయం) : కోదాడ: కోదాడ ఆర్డీఓ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమం, అభివృద్ధి ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్డీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరు మండలంలో ఘనంగా మాజీ ఎమ్మెల్యే సండ్ర జన్మదిన వేడుకలు



సత్తుపల్లి ఆగస్టు 15 ( వుదయం ప్రతినిధి) వేంసూర్ మండలంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పాల వెంకటరెడ్డి మందపాటి వెంకటరెడ్డి కాటే జమలారావు మందపాటి మహేశ్వర్ రెడ్డి మారోజు సురేష్ పుచ్చకాయల శంకర్ రెడ్డి కుక్క పల్లి సుధాకర్ మోరంపూడి శ్రీధర్ దొడ్డ వెంకట కృష్ణారెడ్డి యర్ర రమేష్ గొర్ల ప్రభాకర్ రెడ్డి పొట్రూ ప్రసాద్ గొర్ల సత్యనారాయణ రెడ్డి ఉప్పలపాటి కృష్ణయ్య అర్చపల్లి కరుణ ప్రసాద్ గొర్ల శ్రీనివాస్ రెడ్డి గాదే శ్రీనివాసరావు పగుట్ల వెంకటేశ్వరరావు గొర్ల రామ్మోహన్ రెడ్డి కంటే వెంకటేశ్వరరావు దొడ్డ చెన్నకేశవరెడ్డి బిఆర్ఎస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి





రామచంద్రపురం: ఆగస్టు 15 (వుదయం)80వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని రామచంద్రపురం డివిజన్ పరిధిలోని సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ వార్డు కార్యాలయంలో పటాన్‌చెరు ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు అంజయ్య, సింధు ఆదర్శ్ రెడ్డి, పుష్ప నాగేష్, సీనియర్ నాయకులు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

నాగర్ కర్నూల్ రూరల్, ఆగస్టు 15, (వుదయం ప్రతినిధి): శనివారం నాడు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ పతాకావిష్కరణలు, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి. జిల్లా కలెక్టరేట్‌లోజిల్లా కలెక్టరేట్‌లో కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ గౌరవ వందనం స్వీకరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు, అమరవీరుల త్యాగాలను స్మరించుకోవాలని, ప్రతి పౌరుడు దేశ అభివృద్ధిలో భాగస్వామి కావాలని పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తోందన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, సంక్షేమం, మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా పారదర్శకత, జవాబుదారీతనంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. వందేమాతరం గీతాలు ఆలపించిన విద్యార్థినులను అభినందించి నోట్ పుస్తకాలు,



పెన్నులు అందజేశారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవసహాయం, డీఆర్వో పాండు పాల్గొన్నారు.

జిల్లా పోలీస్ కార్యాలయంలోజిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి. పాటిల్, ఐపీఎస్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి పోలీస్ సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించారు. దేశ సమైక్యత, సమగ్రత కోసం పునరంకితం కావాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషించాలని సూచించారు. అదనపు ఎస్పీ ఎన్. వెంకటేశ్వర్లు, డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు, ఆర్ఐలు, ఎస్ఐలు పాల్గొన్నారు. మున్సిపల కార్యాలయంలోమున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. పట్టణ అభివృద్ధికి ప్రజలతో కలిసి పనిచేస్తామని తెలిపారు. వైస్ చైర్మన్ బాదం రమేష్, కమిషనర్ నాగి రెడ్డి, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం, కాంగ్రెస్ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే, పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి కలిసి జెండా ఆవిష్కరించారు. గ్రామ స్వరాజ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, యువత దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు

లిసీపీఎం లి: జిల్లా కార్యదర్శి వర్ధం పర్వతాలు జెండా ఆవిష్కరించారు. జిల్లా కమిటీ సభ్యులు కే. గీత, పొదిలి రామయ్య, గుంపల్లి అశోక్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్: మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి జెండా ఆవిష్కరించి, రాజ్యాంగ స్ఫూర్తితో సమైక్య భారత్ నిర్మాణానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

బీజేపీ: జిల్లా అధ్యక్షులు వేముల నరేంద్ర రావు జెండా ఆవిష్కరించారు. 'వికసిత్ భారత్--2047' లక్ష్యంతో ముందుకు సాగాలని, కేంద్ర ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరాలని అన్నారు. జిల్లా నాయకులు నాగేంద్ర గౌడ్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ జిల్లా వ్యాప్తంగా దేశభక్తి ఉత్సాహం నెలకొంది.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

అచ్చంపేట ఆగస్టు 15, (వుదయం ప్రతినిధి)

అచ్చంపేట పట్టణంలోని పబ్లిక్ క్లబ్ ఆవరణలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. పబ్లిక్ క్లబ్ అధ్యక్షులు అంగిరేకుల బిక్షపతి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించగా, కార్యవర్గ సభ్యులు, సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జాతీయ పతాకానికి గౌరవ వందనం సమర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశభక్తి, ఐక్యత, సమాజ సేవా స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, క్లబ్ మాజీ అధ్యక్షులు పోకల మనోహర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్, క్లబ్ మాజీ అధ్యక్షులు వెన్ను శ్రీనివాసులు, క్లబ్ ఉపాధ్యక్షులు కందికొండ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కానోజు మనోహర్ ప్రసాద్, మాజీ మున్సిపల్ చైర్మన్ తులసిరాం, మాజీ సర్పంచ్ పిల్లి హరిచంద్ర, కార్యవర్గ సభ్యులు, క్లబ్ సభ్యులు, పట్టణ పుర ప్రముఖులు, ప్రజలు పాల్గొన్నారు.



# స్మార్ట్ కార్డులతో పేదలకు మరింత భరోసా

## వేడుకగా స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

## రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

నాగర్ కర్నూల్, ఆగస్టు 15, (వుదయం బ్యూరో): రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ఎంపీ, ఎమ్మెల్యేలతో కలిసి శనివారం నాగర్‌కర్నూల్ జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డులను వేడుకగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్యం అనంతరం దేశం విద్య, వైద్యం, వ్యవసాయం, ఆహార భద్రత, సామాజిక సంక్షేమం తదితర రంగాల్లో గణనీయ పురోగతి సాధించిందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రభుత్వాలు అనేక కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తున్నాయని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.05 కోట్ల స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన కుటుంబాలకు అందిస్తున్నామన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లాలోని 4 నియోజకవర్గాల పరిధిలోని 20 మండలాల్లో 2,77,457 స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. స్మార్ట్ రేషన్ కార్డు కేవలం రేషన్ సరుకులకే కాకుండా వివిధ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, విద్య, వైద్యం, ఆరోగ్య సేవలు పొందేందుకు ముఖ్యమైన ఆధారమని పేర్కొన్నారు. అర్హత ఉన్నా ఇంతకాలం కార్డులు పొందలేని కుటుంబాలను గుర్తించి కొత్త కార్డులు ఇస్తున్నామన్నారు. రైతుల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ సన్న రకాల ధాన్యాన్ని పండించే రైతులకు క్వింటాల్‌కు రూ. 500 బోనస్‌తో ధాన్యం సేకరిస్తున్నామని చెప్పారు. పేద కుటుంబాలకు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందిస్తున్నామని, మహిళా సంఘాలను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.



ఎంపీ మల్లు రవి: ఆకలి విలువ తెలిసిన సీఎం నాగర్‌కర్నూల్ ఎంపీ డాక్టర్ మల్లు రవి మాట్లాడుతూ ఆకలి విలువ తెలిసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల ఆహార భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ సన్న బియ్యం అందిస్తున్నారన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు, రైతు భరోసా వంటి పథకాలతో ప్రభుత్వం పేదల జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తోందన్నాు. కలెక్టర్ హేమంత కేశవ్: 6 కిలోల సన్న బియ్యం జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మాట్లాడుతూ 2025 ఏప్రిల్ నుంచి జిల్లాలోని 5,99,238 మంది సభ్యులకు 552 రేషన్ దుకాణాల ద్వారా నెలకు ఒక్కొక్కరికి 6 కిలోల సన్న బియ్యం ఉచితంగా పంపిణీ చేస్తున్నామన్నారు. ఈ నెల ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్‌కు కలిపి 17,144.358 మెట్రిక్ టన్నుల బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. కొత్తగా 40,765 రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు వెల్లడించారు.

ఎమ్మెల్యేల వ్యాఖ్యలు నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి మాట్లాడుతూ స్మార్ట్ కార్డుల ద్వారా సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ చెంచు కుటుంబాలకుూాూ కార్డులు ఇవ్వాలని, చిన్న గ్రామాలకు ప్రత్యేక రేషన్ దుకాణాలు ఏర్పాటు చేయాలని కోరారు. బియ్యం నాణ్యత విషయంలో రాజీ పడొద్దని అధికారులకు సూచించారు.

11 మందికి కారుణ్య నియామకాలు

కార్యక్రమానికి ముందు పోలీస్, వైద్య, రెవెన్యూ, జడ్పీ తదితర శాఖల్లో 11 మందికి కారుణ్య నియామక పత్రాలను ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్ అందజేశారు. ప్రతి మండలం నుంచి ఇద్దరు లబ్ధిదారులకు నూతన డిజిటల్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర, మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, అదనపు కలెక్టర్లు బి.చెన్నయ్య, దేవ సహాయం, వివిధ శాఖల అధికారులు, ఆర్‌డిఓలు, తాసిల్దార్లు, డీలర్లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఒక మరపురాని గౌరవం... మరింత బాధ్యతను పెంచింది

అచ్చంపేట ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి ) స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా, క్రీడా ప్రస్థానాన్ని మరియు అంతర్జాతీయ విజయాలను గుర్తిస్తూ మండల ములోని దేవలతండకు చెందిన సభావత్ బాబు నాయక్ ను ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రం అందజేయడం గర్వకారణమైన క్షణం. తెలంగాణ రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా. జి. చిన్నారెడ్డి అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ జిల్లా కలెక్టర్ శ్రీ హేమంత్ కేశవ్ పాటిల్,, జిల్లా ఎస్పీ శ్రీ పాటిల్ సంగ్రామ్‌సింగ్ గణపతరావు, సమక్షంలో ఈ గౌరవం అందుకోవడం నాకు ఎంతో ఆనందాన్ని, మరింత బాధ్యతను కలిగించింది.



ఈ సన్మానం నా కృషికి దక్కిన గుర్తింపే కాకుండా, లిలిఇంకా కష్టపడి మరిన్ని విజయాలు సాధించి జిల్లా, రాష్ట్రం మరియు దేశానికి పేరు తీసుకురావాలనే స్ఫూర్తిని ఇచ్చింది

# సమానత్వం, సామాజిక న్యాయంతోనే సమగ్ర అభివృద్ధి

## రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి

నాగర్ కర్నూల్, ఆగస్టు 15, (వుదయం బ్యూరో): 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం నాగర్‌కర్నూల్ పట్టణంలోని పోలీస్ పెరేడ్ మైదానంలో ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి ముఖ్య అతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, నాగర్‌కర్నూల్ శాసనసభ్యులు డాక్టర్ కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, అచ్చంపేట శాసనసభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, జిల్లా ఫారెస్ట్ అధికారి రేవంత్ చంద్ర, ఎఫ్.డి.ఓ చంద్ర ప్రకాష్, అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.చెన్నయ్య, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు దేవ సహాయం తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ రాష్ట్రం ఏ ఆశయంతో ఏర్పడిందో ఆ దిశగా అందరి ఆకాంక్షల మేరకు కృషి చేయాలని, స్వేచ్ఛ, సామాజిక న్యాయాన్ని పాటిస్తూ రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్రంలో సృష్టిస్తున్న సంపదను సమానత్వం, సామాజిక న్యాయం ప్రాతిపదికగా సమస్త ప్రజానికానికి పంపిణీ చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పురోగమిస్తోందన్నారు. సకల జనుల సంక్షేమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా పోలీస్ గౌరవ వందనాన్ని స్వీకరించి వివిధ శాఖల ద్వారా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, సాధించిన లక్ష్యాలపై ప్రగతి నివేదికను చదివి వినిపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధులు స్వర్గీయ సినిమా శంకరయ్య సతీమణి అంబటి లీలావతిని శాలువాతో సత్కరించారు.

విద్యార్థుల కళాత్మక ప్రదర్శనలు





జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు దేశభక్తి నృత్యాలు ప్రదర్శించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాడూరు విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధులను కళారూపంలో ఆవిష్కరించి మొదటి బహుమతి దక్కించుకున్నారు. జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నాగర్‌కర్నూల్ విద్యార్థుల భారత ఆర్మీ జవాన్ల సాహసాల ప్రదర్శనకు రెండో బహుమతి, కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినుల సమైక్య భారతం నృత్యానికి మూడో బహుమతి లభించింది. కేకే రెడ్డి తెలకపల్లి ఉన్నత పాఠశాల, కల్వకుర్తి మహాత్మ జ్యోతిబాపూలే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థుల ప్రదర్శనలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులను ముఖ్య అతిథి, కలెక్టర్, ఎంపీ, ఎమ్మెల్యేలు అభినందించి మెమొంటోలు అందజేశారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన జిల్లా విద్యాశాఖ అధికారి రమేష్ కుమార్‌ను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం వివిధ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను ముఖ్య అతిథి తిలకించారు. ప్రభుత్వ విధి నిర్వహణలో ఉత్తమ సేవలు అందించిన వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, పోలీస్ అధికారులకు ఉత్తమ సేవా ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఆర్.డి.ఓ అర్చన, డి.ఎస్.పీలు, జిల్లా అధికారులు, నాగర్‌కర్నూల్ మార్కెట్ కమిటీ చైర్మన్ రమణారావు, గ్రంథాలయ చైర్మన్, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ శాఖల సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

## జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎంపీడీవో, తాసిల్దార్



బిజినపల్లి, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): మండల కేంద్రంలోని ప్రభుత్వ కార్యాలయంలో శనివారం 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపీడీవో కథలప్ప, తాసిల్దార్ మునీరుద్దీన్ సంయుక్తంగా జాతీయ జెండాను ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు.

అనంతరం వారు మాట్లాడుతూ గణతంత్ర దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. స్వాతంత్ర్య ఫలాలు ప్రతి ఒక్కరికీ అందేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏపీవో ఈశ్వర్, వెటర్నరీ డాక్టర్ జీవిత, ప్రజాప్రతినిధులు, సిబ్బంది, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

## -100 మందికి పైగా యువత రక్తదానం

నాగర్‌కర్నూల్ రూరల్, ఆగస్టు 15, వుదయం ప్రతినిధి: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు సమీపంలో మైల్‌స్టోన్ యూత్ ఆధ్వర్యంలో శనివారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు.

గత ఎనిమిదేళ్లుగా మైల్‌స్టోన్ యూత్ ఆధ్వర్యంలో పాలమూరు బ్లడ్ బ్యాంక్ సహకారంతో రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఏడాది నిర్వహించిన శిబిరంలో 100 మందికి పైగా యువత పాల్గొని రక్తదానం చేశారు.



ఇప్పటివరకు 30 సార్లు రక్తదానం చేసి పలువురికి ఆదర్శంగా నిలిచిన ధన్నోజు వీరేష్‌ను ఈ సందర్భంగా పలువురు అభినందించారు.

ఇలాంటి సేవా కార్యక్రమం నిర్వహించడం ఆనందంగా ఉందని మైల్‌స్టోన్ యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు జి. నరేష్ తెలిపారు. ప్రతి సంవత్సరం ఈ మహోన్నత కార్యక్రమానికి సహకారం అందిస్తున్న పాలమూరు బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే యూత్ సభ్యులు చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అండగా నిలుస్తున్న సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో రాగి శ్రవణ్, తిరుపతి, సూర్య, డాక్టర్ మణి, తేజవర్ధన్ రెడ్డి, ఆవుల వంశీ, పట్నం శివ తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహం

బిజినపల్లి, ఆగస్టు 15, వుదయం ప్రతినిధి: నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి చెందిన కేతావత్ ప్రేమ్ (రాజు) నాయక్ తన సొంత గ్రామమైన లట్టుపల్లిలో శనివారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జడ్పీ హైస్కూల్‌లో 2024-2025 సంవత్సరానికి గాను ూాజ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వచ్చే సంవత్సరం కూడా ూాజ ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన వారికి మరియు ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన వారికి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఇలాంటి ప్రోత్సాహాలతో విద్యార్థుల్లో నూతన ఉత్సాహం నింపాలన్నదే తన ఉద్దేశమని పేర్కొన్నారు.



ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య, ఉపాధ్యాయ బృందం, లట్టుపల్లి గ్రామ సర్పంచ్ శివ లీలా చంద్ర గౌడ్, వార్డు సభ్యులు, గ్రామానికి చెందిన శ్రీనివాస్ రెడ్డి, సిద్దయ్య, తిరుపతి రెడ్డి, సుధాకర్ రెడ్డి, చంద్ర గౌడ్, పంతుల బాపూజీ, గౌసియా బేగం, రాజేందర్ గౌడ్, ప్రవీణ్ రెడ్డి, నవీన్ రెడ్డి, శేఖర్ గౌడ్, గుడ్ల మహేష్, పంతుల జియాజీ తదితరులు పాల్గొన్నారు.

# మున్నేరు వరదల నియంత్రణకు రూ.525.36 కోట్లతో రక్షణ గోడ

## విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు, ప్రభుత్వ శాఖల శకటాలు ప్రత్యేక ఆకర్షణ

## స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మం వుదయం బ్యూరోఆగస్టు 15: 2047 నాటికి తెలంగాణను 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం అన్ని రంగాల్లో వేగంగా ముందుకు సాగుతోందని రాష్ట్ర ఉ ప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ప్రణాళిక శాఖల మంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఖమ్మం పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉదయం పోలీసుల గౌరవ వందనం స్వీకరించిన అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పోలీస్ కవాతు నుంచి గౌరవ వందనం స్వీకరించి ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాత్రికేయులకు హృదయపూర్వక స్వాతంత్య్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను 2047 నాటికి 3 ట్రిలియన్ అమెరికన్ డాలర్లకు పెంచే మహత్తరలక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు.

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత:

రైతు సంక్షేమమే ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత అని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. రైతు భరోసా పథకం ద్వారా జిల్లాలో 3,41,913 మంది రైతులకు రూ.427.97 కోట్లు, పంట రుణమాఫీ క్రింద 1,31,760 మంది రైతులకు రూ.912.10 కోట్లు, రైతు బీమా ద్వారా 803 మంది రైతు కుటుంబాలకు రూ.40.15 కోట్లు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. అదేవిధంగా 44,568 మంది రైతుల నుంచి రూ.681.49 కోట్ల విలువైన 2,83,956.397 మెట్రిక్ టన్నుల మొక్కజొన్నను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేశామని చెప్పారు. యాసంగి 2025--26లో 20,085 మంది రైతుల నుంచి 14,62,411.60 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసి రూ.346.82 కోట్లను రైతుల బ్యాంకు ఖాతాల్లో నేరుగా చెల్లించామని తెలిపారు. జిల్లాలోని 129 రైతు వేదికలు, 62 వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ల ద్వారా ప్రత్యామ్నాయ పంటలు, ప్రకృతి వ్యవసాయం, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు పద్ధతులపై రైతులకు నిరంతర శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 3,098 ఎకరాల్లో కొత్తగా



ఆయిల్‌పామ్ సాగు చేపట్టేందుకు రూ.29.37 కోట్ల రాయితీ అందించామని, సూక్ష్మ నీటి సేద్య పథకం క్రింద 3,082 ఎకరాల్లో డ్రిప్, స్ప్రింక్లర్ వ్యవస్థలు ఏర్పాటు చేసి రూ.7.37 కోట్ల రాయితీ అందించామని తెలిపారు.

విద్యారంగంలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానం:

సెంట్రలైజ్డ్ మెకనైజ్డ్ కిచెన్ వ్యవస్థను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురుకుల, రెసిడెన్షియల్ విద్యాసంస్థలకు విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ఖమ్మం జిల్లాలో బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో 66 వేల 882 మంది విద్యార్థుల నమోదు జరిగిందని తెలిపారు. ఫౌండేషనల్ లిటరసీ, న్యూమరసీలో ఖమ్మం జిల్లా రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉండగా, పర్ఫార్మెన్స్ గ్రేడింగ్ ఇండెక్స్‌లో 5వ స్థానంలో ఉందన్నారు.

# నల్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆర్థిక సహాయం

మునగాల, ఆగస్టు 15 (వుదయం): మునగాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో పదో తరగతిలో ప్రథమ ర్యాంకు సాధించిన విద్యార్థులకు మునగాల సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ రూ.10 వేల చొప్పున ఆర్థిక సహాయం అందజేశారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ ఏడాది కూడా నల్లపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులను ప్రోత్సహించే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి స్వయంకృషితో చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు తల్లిదండ్రులకు, తాము పుట్టిన గ్రామానికి, చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించేందుకు నల్లపాటి ఫౌండేషన్ ద్వారా భవిష్యత్తులోనూ ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆమె పేర్కొన్నారు.



# పంట పొలంలోనే స్వాతంత్ర్య సంబరాలు..

## జెండా ఎగురవేసిన రైతు కూలీలు

చర్ల, ఆగస్టు 15: (వుదయం ప్రతినిధి) స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేసి వేడుకలు నిర్వహించడం సర్వసాధారణం. అయితే దేశానికి అన్నం పెట్టే రైతు, రైతు కూలీలు తమ కార్యాలయమైన పంట పొలంలోనే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించడం ప్రత్యేకంగా నిలిచింది.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం ఆర్. కొత్తగూడెం గ్రామంలో శనివారం ఉదయాన్నే వరినాట్లు వేసేందుకు పొలానికి వెళ్లిన రైతు కూలీలు వినూత్నంగా స్వాతంత్య్ర దినోత్సవాన్ని జరుపుకున్నారు. తాము పనిచేస్తున్న పంట పొలంలోనే మేస్త్రి చిమిడి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం జాతీయ పతాకానికి సెల్యూట్ చేసి, జాతీయ గీతాన్ని ఆలపిస్తూ దేశభక్తిని చాటుకున్నారు. పొలంలో వరినాట్లు వేస్తూనే స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు జరుపుకోవడం అందరినీ ఆకట్టుకుంది.

దేశ ప్రజల ఆకలి తీర్చేందుకు ఎండ, వానలను లెక్కచేయకుండా కష్టపడే రైతు కూలీలు.. తమ శ్రమించే నేలపైనే జాతీయ జెండాను ఎగురవేసి స్వాతంత్య్ర వేడుకలు నిర్వహించడం దేశభక్తికి ప్రతీకగా నిలిచింది.

# ఎగిరిన మువ్వన్నెల జెండా

## గ్రామ గ్రామానా మువ్వన్నెల జెండాతో స్వాతంత్ర్య సంబరాలు

మునగాల, ఆగస్టు 15 (వుదయం): మునగాల మండల కేంద్రంతో పాటు మండలంలోని 22 గ్రామాల్లో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సంజీవరెడ్డి, రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ సరిత, వ్యవసాయ శాఖ కార్యాలయంలో మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, సొసైటీలో చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ సుశాంత్ జాతీయ జెండాలను ఎగురవేసి స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని 22 గ్రామాల్లో ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల ఆవరణలో పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. మునగాల మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు, సొసైటీ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ చింతకాయల ఉపేందర్, ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణవేణి, గ్రామ పెద్దలు ఉప్పుల జానకిరెడ్డి, శెట్టి గిరి, యుగంధర్‌రెడ్డి, దేవవరం వెంకటరెడ్డి, గండు అంజయ్య, వల్లూరి వెంకటకృష్ణ, కొమ్ము వీధరావు, గుండు నాగేశ్వరరావు, చెక్క కిషోర్, బోలక నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మోడల్ స్కూల్‌లో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు



మునగాల, ఆగస్టు 15 (వుదయం): మునగాల మండల కేంద్రంలోని తెలంగాణ మోడల్ స్కూల్‌లో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కోదాడ ప్రథమ అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎం.డి. ఉమర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి ఎం.డి. ఉమర్ విద్యార్థినీ, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా పోక్సో చట్టం, బ్లాక్‌మెయిలింగ్ వంటి అంశాలపై విద్యార్థులకు వివరించారు. విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, తమ హక్కులు, బాధ్యతలను తెలుసుకోవాలని సూచించారు.

కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఉయ్యాల నరసయ్య గౌడ్, రిటైనర్ న్యాయవాదులు, పారాలీగల్ వాలంటీర్లు ఎం.డి. ముజిఫర్, సైదమ్మ, విజయరాం, వెంకటరత్నం, లావణ్య, మునగాల పోలీస్ సబ్‌ఇన్‌స్పెక్టర్ సంజీవరెడ్డి, గ్రామ సర్పంచ్ నల్లపాటి ప్రమీల శ్రీనివాస్, ఉపసర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, కోదాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాసర్ల కోటేశ్వరరావు, కలుకోవా గ్రామం మాజీ సర్పంచ్ సిపిఎం పార్టీ మండల నాయకులు బుర్రి శ్రీరాములు మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కె. వీరబాబు, మాజీ ప్రిన్సిపాల్ బి. సైదయ్య గౌడ్, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కేశవాపురం గ్రామపంచాయతీలో ఘనంగా 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

చర్ల, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి): చర్ల మండలంలోని కేశవాపురం గ్రామపంచాయతీలో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాపుల శారద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ కాపుల శారద మాట్లాడుతూ.. దేశ స్వాతంత్య్రం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల ఆశయాలను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకుని దేశ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాభివృద్ధితో పాటు పరిశుభ్రత, విద్య, సామాజిక బాధ్యతల పట్ల ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో వ్యవహరించాలని కోరారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి అభినందించారు. విద్యార్థులు చిన్ననాటి నుంచే దేశభక్తి భావాలను పెంపొందించుకుని విద్యలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.



ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కూనారపు సతీష్, పంచాయతీ కార్యదర్శి శ్యాం కుమార్, సీనియర్ నాయకులు నాగరాజు, పాఠశాల హెచ్ఎం బుచ్చిరాజు కోటేశ్వరరావు, రాధ, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, గ్రామ యువత, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జాతీయ పతాకానికి వందనం చేసి స్వాతంత్య్ర దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

# మువ్వన్నెల జెండా నీడన ఆర్ఎంపీల స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు

మునగాల, ఆగస్టు 15 (వుదయం): మునగాల మండల కేంద్రంలోని స్నేహశృతి ప్రథమ చికిత్స కేంద్రం ఆవరణలో 80వ స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను మండల ఆర్ఎంపీ వైద్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి, దేశ స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని ఈ సందర్భంగా పలువురు పేర్కొన్నారు.



ఆర్ఎంపీ వైద్యులు ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు అందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని, ప్రజల ఆరోగ్యంపై అవగాహన కల్పించడంతో పాటు అత్యవసర పరిస్థితుల్లో ప్రథమ చికిత్స అందించడం ఎంతో ముఖ్యమని కార్యక్రమంలో పాల్గొన్న వారు తెలిపారు. స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని వైద్యులు, సిబ్బంది పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంపీ వైద్యుల జిల్లా అధ్యక్షుడు దొంతగాని రవిబాబు, మండల అధ్యక్షుడు శ్రీశైలం, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటేశ్వరరావు నాయి బ్రాహ్మణ మండల సంఘం అధ్యక్షుడు బెజవాడ గోవర్ధన్ తాడువాయి పిఏసిఎస్ చైర్మన్ తొగరు సీతారాములు ఆర్ఎంపీ వైద్యులు మండవ శ్రీనివాస్, గౌడ్ బాబు, ఖదీర్, వెంకటప్పయ్య, తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పేద విద్యార్థులకు స్కూల్ కిట్ల పంపిణీ

## మన అమ్మ హాస్పిటల్ డా. సుధీర్ కుమార్



సూర్యాపేట, ఆగస్టు 15: వుదయం ప్రతినిధి : 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకుని మన అమ్మ హాస్పిటల్ అధినేత డా. సుధీర్ కుమార్, ఎం.ఎస్ ఆర్థో ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద మరియు ప్రతిభావంతులైన విద్యార్థులకు సహాయం అందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులకు స్కూల్ బ్యాగులు, పెన్నులు, కంపాస్ బాక్సులు అందజేశారు. మొత్తం రూ.25,000 విలువైన సామాగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థుల విద్యాభివృద్ధికి తనవంతు సహాయాన్ని అందించడం సంతోషంగా ఉందని, చిన్న సహాయమైనా వారి భవిష్యత్తుకు గొప్ప మెట్టు అవుతుందని డా. సుధీర్ కుమార్ అన్నారు. ప్రముఖులు పాల్గొన్నారు

ఈ కార్యక్రమంలో లికాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ బాల్టు శోభన్ బాబు , జి. ఆంజనేయులు , గ్రామ సర్పంచ్ మొక్క వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులను అభినందించారు. పేద విద్యార్థులను ప్రోత్సహించేందుకు ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగించాలని వారు కోరారు.కార్యక్రమం అనంతరం విద్యార్థులు "జై హింద్" నినాదాలతో డా. సుధీర్ కుమార్ కు కృతజ్ఞతలు తెలిపారు.






# బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు.

మధిర, ఆగస్టు 15, వుదయం ప్రతినిధి: మధిర బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జరిగిన పతావిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ పోరాట యోధులు గడ్డం భద్రయ్య మువ్వన్నెల జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా లింగాల మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజు మాట్లాడుతూ ఎందరో మహానీయుల త్యాగఫలం మనం జరుపుకుంటున్న ఈ 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అని తెలియజేసినారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చలువ వలన మన తెలంగాణకు కూడా స్వాతంత్ర స్ఫూర్తితో ఎటువంటి నెత్తురు చుక్క చిందించకుండా తెలంగాణ ప్రజల సబ్బండ వర్గాల సహకారంతో కేసీఆర్ తెలంగాణ సాధించారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో చిత్తారు నాగేశ్వరరావు,మధిర మున్సిపాలిటీ 19 వార్డు కౌన్సిలర్ యన్నంశెట్టి వెంకట అప్పారావు, బిక్కీ కృష్ణ ప్రసాద్,పల్లపోతు వెంకటేశ్వరరావు ఆరిగే శ్రీనివాసరావు,రావూరి శ్రీనివాసరావు,రంగశెట్టి కోటేశ్వరరావు, ఆయిలూరి ఉమామహేశ్వర్ రెడ్డి,పరిస శ్రీనివాసరావు, ఆళ్ల నాగబాబు, చీదిరాల రాంబాబు, అబ్దుల్ ఖురేషి, సయ్యద్ ఇక్బాల్, ముత్తావరపు ప్యారి, వేల్పుల శివ,నాగులవంచ రామారావు, ఖాదర్, రంజిత్, లంకెమల్ల నాగేశ్వరరావు, అంగడాల గోపి, వీరంశెట్టి సీతారామయ్య, కిష్టా శేషగిరి, వూటుకూరి రమేష్, షేక్ మౌలాలి, పెద్దపూడి సుధాకర్ (చంటి), నీలం రమేష్, గుగులోతు కృష్ణ నాయక్, కంభంపాటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సమరయోధులకు సత్కారం

మధిర, ఆగస్టు 15, వుదయం ప్రతినిధి: మధిర సేవా సమితి ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్య్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని స్వాతంత్య్ర సమరయోధులు ముప్పా సీతారావమ్మని ఘనంగా సత్కరించారు. ప్రతి సంవత్సరం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా సమరయోధులను గౌరవించడం సేవా సమితి ఆనవాయితీగా కొనసాగిస్తోందని ప్రసాదరావు తెలిపారు. ఈ సందర్భంగా మధిర సేవా సమితి అధ్యక్షుడు పల్లపోతు ప్రసాదరావు మాట్లాడుతూ దేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన సమరయోధుల సేవలు,త్యాగాలను ప్రతి ఒక్కరూ గుర్తుంచుకోవాలని అన్నారు.స్వాతంత్య్ర సమరయోధులు చేసిన త్యాగాల గురించి నేటి యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని పేర్కొన్నారు.స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని, వారి సేవలను భావితరాలకు స్ఫూర్తిగా నిలిపేలా కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉ ందని సేవాసమితి అధ్యక్షులు ప్రసాదరావుఅన్నారు.స్వాతంత్య్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడం మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మధిర సేవాసమితి గౌరవ సలహాదారులు జంగా నరసింహారెడ్డి,మధిర పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు కాంగ్రెస్ నాయకులు వంగవేటి రాజశేఖర్,కాంగ్రెస్ నాయకులు పత్తేపురపు సంగయ్య, ముప్వ పద్మావతి, ఏలూరు దుర్గాప్రసాద్, కష్టాల సతీష్, కొత్తూరు నరసింహారావు, గాలి ప్రసాద్, నకిరికంటి గోవిందు, పూర్ణకంటి విజయరాణి, వనపర్తి కళావతి, వనపర్తి గురునాథం,చెడే రామ కోటేశ్వరరావు,బాణాల శంకరాచారి,చలువాది కృష్ణమూర్తి ఆర్టీసీ రిటైర్డ్, నేరెళ్ల శ్రీనివాసరావు,గార్లపాటి సత్యనారాయణ,కాజా చక్రధర్ రావు,వేముల నవీన్ కుమార్, ఎస్.కె మౌలాలి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మధిర, ఆగస్టు 15, వుదయం ప్రతినిధి: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని మధిరలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క క్యాంపు కార్యాలయంలో డాక్టర్ వాసిరెడ్డి రామనాథం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మధిర మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ సామినేని సుజాత జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పారుపల్లి విజయకుమార్ జెండా ఆవిష్కరణ నిర్వహించారు. బాబూజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహం వద్ద మోదుగు నాగలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాజ్యాంగ విలువలను పరిరక్షిస్తూ దేశాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మధిర పట్టణ అధ్యక్షులు తలుపుల వెంకటేశ్వర్లు,జిల్లా నాయకులు వేమిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మధిర మార్కెట్ చైర్మన్ బండారు నరసింహారావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చావా వేణు, మాజీ మండల అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మాజీ పట్టణ అధ్యక్షులు మిర్యాల వెంకటరమణ గుప్తా, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమాటి నవీన్ రెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, మధిర వార్డు కౌన్సిలర్లు, డివిజన్ అధ్యక్షులు, గ్రామ శాఖ నాయకులు, వివిధ హోదాల్లోని నాయకులు, క్యాంపు కార్యాలయ సిబ్బంది, కార్యకర్తలు, యువజన, మహిళా నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తించాలి:అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

### అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ బాధ్యతా యుతంగా భాగస్వాములు కావాలి

### ఉద్యోగులు తమ విధులను సమర్థవంతంగా, నిబద్ధతతో నిర్వహించాలి



ఖమ్మం, ఆగస్ట-15 స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని విధులు నిర్వర్తించాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాకు గౌరవ వందనం సమర్పించారు. అనంతరం అధికారులు, ఉద్యోగులను ఉద్దేశించి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం సాధించడం వెనుక ఎందరో స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, పోరాటాలు ఉన్నాయని అన్నారు. దేశం కోసం ప్రాణాలను సైతం త్యాగం చేసిన మహనీయుల సేవలను, త్యాగాలను ప్రతి ఒక్కరూ ఎల్లప్పుడూ స్మరించుకోవాలని పేర్కొన్నారు. స్వాతంత్ర్యం ద్వారా లభించిన హక్కులతో పాటు ప్రతి ఒక్కరిపై బాధ్యతలు కూడా ఉన్నాయని తెలిపారు. దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉంటూ, తమ విధులను సమర్థవంతంగా, నిబద్ధతతో, బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని అన్నారు. ప్రభుత్వ పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో పనిచేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం ద్వారా ప్రభుత్వంపై ప్రజల నమ్మకాన్ని మరింత పెంపొందించాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని నిజాయితీ, క్రమశిక్షణ, అంకితభావంతో విధులు నిర్వహిస్తూ జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని అదనపు కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి రామ్మూర్తి, జిల్లా అధికారులు, కలెక్టరేట్ అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తి, ఐక్యతతో భారత నిర్మాణంలో భాగస్వాములమవుదాం

### వర్తక సంఘం పట్టణ అధ్యక్షుడు గండూరి కృపాకర్



సూర్యాపేట, ఆగస్టు 15: వుదయం ప్రతినిధి : 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణ ప్రజలకు వర్తక సంఘం పక్షాన శుభాకాంక్షలు తెలిపారు. వర్తక సంఘం పట్టణ అధ్యక్షుడు గండూరి కృపాకర్ స్థానిక కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశభక్తి, ఐక్యత, సోదరభావంతో దేశ ప్రగతికి ప్రతి ఒక్కరం భాగస్వాములమవుదామని పిలుపునిచ్చారు. స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ, భిన్నత్వంలో ఏకత్వాన్ని కాపాడి, సమానత్వం, సౌభ్రాతృత్వంతో కూడిన బలమైన ప్రజాస్వామిక భారత నిర్మాణమే వారికి నిజమైన నివాళి అన్నారు. నవభారత నిర్మాణంలో తన వంతు బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని కోరారు.

# స్వాతంత్ర్య వేడుకల్లో ఆటో కార్మికుల సందడి

### జాతీయ జెండాను ఎగురవేసిన పామార్ బాలాజీ



చర్ల, ఆగస్టు 15: (వుదయం ప్రతినిధి) : సిఐటియు శ్రీ గణేష్ ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. చర్ల ఆర్టీసీ బంక్ ఎదురుగా జరిగిన కార్యక్రమంలో శ్రీ గణేష్ ఆటో యూనియన్ అధ్యక్షులు పామార్ బాలాజీ జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు.

ఈ సందర్భంగా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను కొనసాగిస్తూ దేశ సమైక్యత, సౌభ్రాతృత్వం, అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆటో కార్మికులు జాతీయ జెండాకు వందనం చేసి దేశభక్తి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు, చింతలపాటి అశోక్, మచ్చా రామారావు, బందెల చంటి, దొడ్డి హరినాగవర్మ , ఆదివాసీ నాయకులు తాటి రామకృష్ణ, ఇర్ఫా ప్రకాష్, శ్యామల తరుణ్ పాల్గొన్నారు. ఆటో యూనియన్ కార్యదర్శి కోడిరెక్కల నాగరాజు, ఉపాధ్యక్షులు బాలరాజుల సత్తిరాజు, ధనసరి సంపత్, మాజీ ఉపాధ్యక్షులు పాలెం నాగరాజు, ఉప కార్యదర్శి చల్లా అశోక్, యూత్ ప్రెసిడెంట్ కంచర్ల సతీష్, జంజిరాల తులసీరామ్, కోశాధికారి కుక్కడపురాంబాబు తదితరులతో పాటు పలువురు యూనియన్ నాయకులు, ఆటో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.

# ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జూనియర్ కాలేజ్ ప్రాంగణంలో జాతీయ పతాకాన్ని, తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ముఖ్య అతిథి హోదాలో ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా మాట్లడుతూ ప్రియమైన స్వాతంత్ర్య సమరయోధులకు, అమరవీరుల కుటుంబ సభ్యులకు, జిల్లా ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, న్యాయమూర్తులకు, అధికారులు, ఉద్యోగులకు, కర్షకులు, కార్మికులు, పాత్రికేయులు, విద్యార్థినీ విద్యార్థులకు 80వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. ప్రపంచ చరిత్రలో ఆగస్టు 15వ తేదీకి విశిష్ట స్థానం ఉంది. సుమారు రెండు శతాబ్దాల బ్రిటిష్ పాలన నుంచి మన దేశానికి స్వాతంత్ర్యం లభించిన పవిత్రమైన రోజు ఇది. దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనీయులు తమ ప్రాణాలను సైతం త్యాగం చేశారు. వారి త్యాగాలకు ఈ సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నాను. వారి ఆదర్శాలను స్ఫూర్తిగా తీసుకొని, దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, సామాజిక న్యాయం కోసం మనమందరం ఐక్యంగా పనిచేద్దాం. పూజ్య బాపూజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేయడానికి కృషి చేద్దాం. ఈ సందర్భంగా తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమశీ కోసం జిల్లాలో అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి పథకాలు, సంక్షేమ కార్యక్రమాల ప్రగతిని మీకు వివరించడానికి సంతోషిస్తున్నాను. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి , ఎస్పీ అక్షాంశ్ యాదవ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు, రెవిన్యూ అదనపు కలెక్టర్ వెంకారెడ్డి, మున్సిపల్ కమీషనర్ శ్రీ వాణి, వైస్ చైర్మన్ మంజుల, గ్రంధాలయ చైర్మన్ అవేజ్ చిస్తీ ,జడ్పీ సి ఈ ఓ శోభారాణి జిల్లా అధికారులు, అమరవీరుల కుటుంబ సభ్యులు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# భారత్ మాతాకీ జై నినాదాలతో మార్మోగిన బీజేపీ కార్యాలయం.

### 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన నెల్లూరి కోటేశ్వరరావు



ఖమ్మం, వుదయం బ్యూరో ఆగస్టు 15: 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఖమ్మంలోని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి సేవలను కొనియాడారు. దేశ స్వాతంత్ర్యం కోసం తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన మహనీయుల త్యాగాల ఫలితంగానే నేడు మనం స్వేచ్ఛా వాయువులు పీలుస్తున్నామని పేర్కొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన 'వందే మాతరం' గీతాన్ని ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఆలపించి, దేశభక్తిని చాటుకున్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను నేటి తరానికి చేరవేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని నాయకులు పేర్కొన్నారు. దేశ సమగ్రత, సార్వభౌమత్వం, ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రతి పౌరుడు తన వంతు బాధ్యతను నిర్వర్తించాలని పిలుపునిచ్చారు.

స్వాతంత్ర్యం వచ్చి ఎనిమిది దశాబ్దాలు పూర్తవుతున్న సందర్భంగా దేశం సాధించిన ప్రగతిని నాయకులు గుర్తుచేశారు. వ్యవసాయం నుంచి అంతరిక్షం వరకు, సాంకేతికత నుంచి రక్షణ రంగం వరకు భారత్ ప్రపంచ స్థాయిలో తన సత్తా చాటుతోందని అన్నారు. భవిష్యత్ భారత నిర్మాణంలో యువత కీలక పాత్ర పోషించాలని, దేశ అభివృద్ధిని వేగవంతం చేసేందుకు నైపుణ్యాలు, క్రమశిక్షణ, దేశభక్తితో ముందుకు సాగాలని సూచించారు.

స్వాతంత్ర్య దినోత్సవ సత్యనారాయణ, రాష్ట్ర ఎస్టీ మోర్చా ఉపాధ్యక్షుడు శ్యామ్ రాథోడ్, మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు పమ్మి అనిత, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు కార్యకర్తలు పాల్గొని స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు అన్నదానం దాతల ఔదార్యం



చర్ల, ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) : 80వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వనవాసీ కళ్యాణ పరిషత్ ఆధ్వర్యంలోని కొమరం భీం విద్యార్థి నిలయం, శబరీ బాలికా నిలయం విద్యార్థులకు అన్నదానం నిర్వహించారు. ప్రముఖ వ్యాపారవేత్త కీర్తిశేషులు చిలంచర్ల విశ్వేశ్వరరావు జ్ఞాపకార్థం ఆయన కుమారులు కోటేశ్వరరావు, సాయి విద్యార్థుల కోసం క్వింటా బియ్యం అందించడంతో పాటు మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజనం వడ్డించి, దేశ స్వాతంత్ర్య దినోత్సవాన్ని సేవా కార్యక్రమంతో జరుపుకోవడం పట్ల దాతల కుటుంబాన్ని నిలయ కమిటీ సభ్యులు అభినందించారు. విద్యార్థుల కోసం చేసిన ఈ సహాయానికి కోటేశ్వరరావు, సాయి కుటుంబ సభ్యులకు నిలయ కమిటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.

# సూర్యాపేట అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం: మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



సూర్యాపేట, ఆగస్టు 15: వుదయం ప్రతినిధి : 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి జాతీయ జెండా ఆవిష్కరించారు. కలెక్టర్ తేజస్ పవార్, ఎస్పి నరసింహ పాల్గొన్నారు.

సూర్యాపేట జిల్లా సర్వతోముఖ అభివృద్ధి చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

జిల్లాలో ప్రధాన సంక్షేమ పథకాలు

- మహాలక్ష్మి: 5.68 కోట్ల ఉచిత బస్సు ప్రయాణాలు. రూ.343 కోట్ల లబ్ధి.
- రూ.500 గ్యాస్: 5.52 లక్షల సిలిండర్లు. రూ.15.26 కోట్ల సబ్సిడీ.
- గృహ జ్యోతి: 1.91 లక్షల కుటుంబాలకు ఉచిత కరెంట్.
- ఇందిరమ్మ ఇండ్లు: 12,868 కేటాయింపు. రూ.167 కోట్లు జమ.
- రైతు భరోసా: 2.90 లక్షల మందికి రూ.364 కోట్లు.
- ధాన్యం కొనుగోలు: రూ.901 కోట్లతో 3.77 లక్షల మెట్రిక్ టన్నులు.
- నీటిపారుదల: ముక్త్యాల, జానపాడు, రాజీవ్ ఎత్తిపోతల పథకాలతో 77 వేల ఎకరాలకు సాగునీరు.
- విద్య: 3 నియోజకవర్గాల్లో యంగ్ ఇండియా స్కూల్స్. రూ.600 కోట్లు.
- వైద్యం: హెచ్ పి వి వ్యాక్సినేషన్లో జిల్లా రాష్ట్రంలో 3వ స్థానం.

"2047 నాటికి తెలంగాణను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు తెలంగాణ రైసింగ్ 2047 విజన్ తో పని చేస్తున్నాం" అని మంత్రి అన్నారు.

# మండల ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



చిలుకూరు ఆగస్టు 15:( వుదయం ) తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ చిలుకూరు మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు మల్లం వెంకటేశ్వర్లు,ఆధ్వర్యములో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన సభ్యులందరితో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించి, జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం దేశ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. వారు మాట్లాడుతూ, దేశ సమైక్యత, ప్రజాస్వామ్య విలువలు, స్వేచ్ఛా స్వాతంత్ర్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో, ఎంపీడీవో ముక్కపాటి నరసింహారావు, ఎమ్మార్వో ధ్రువ కుమార్, సర్పంచ్ కొల్లు పుల్లమ్మ నాగయ్య,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు వార్త రిపోర్టర్ కాంపాటి గురవయ్య, ప్రెస్ క్లబ్ అండ్ ఎం జె ఎఫ్ అధ్యక్షులు సిద్దెల శ్రీనివాసరావు, సాక్షి రిపోర్టర్ కోడారు బ్రహ్మం, ఈనాడు రిపోర్టర్ గోవింద చారి, వుదయం పత్రిక రిపోర్టర్ కాంపాటి శ్రీనివాసరావు, ప్రజావాణి రిపోర్టర్ షేక్ మీరా, జనం సాక్షి రిపోర్టర్ వంశీకృష్ణ, నేటి సాక్షి రిపోర్టర్ మొక్క వెంకన్న, మీడియా టుడే రిపోర్టర్ వేముల వెంకట్, విజన్ ఆంధ్ర రిపోర్టర్ కృష్ణ మూర్తి, మీడియా టుడే జిల్లా స్టాపర్ అమర గాని కృష్ణ, ప్రజా దర్బార్ రిపోర్టర్ వీరబాబు, కుర్ర రామారావు, లక్ష్మణ్,వార్డు నెంబర్లు తదితరులు పాల్గొన్నారు.

# దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలి

### మహనీయుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ జీవులం

### టిజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ

### ఖమ్మం ప్రెస్ క్లబ్ అట్టహాసంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు




ఖమ్మం ఆగస్టు 15: దేశ అభ్యున్నతి కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని, లౌకికవాద ప్రజాస్వామ్య సమ సమాజా నిర్మాణం కోసం ఆనాటి మహనీయులు చేసిన త్యాగాల ఫలితాలుగానే నేడు స్వేచ్ఛ జీవులుగా ఉంటున్నామని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ అన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో శనివారం 80 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు జాతీయ పతాకాన్ని ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమ ముఖ్య అతిథులు యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆకుతోట ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి చిర్రా రవి లు మాట్లాడుతూ..స్వాతంత్ర్య కోసం అనేకమంది తమ ప్రాణాలను తృణప్రాయంగా పెట్టి స్వాతంత్ర్యన్నీ సాధించాలని, వారు చేసిన త్యాగాలు బావితరాలకు మార్గదర్శకమని అన్నారు. ఐక్యతతోనే ఏదైనా సాధించవచ్చు అని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం తమ యూనియన్ నిరంతరం పాటుపడుతుందని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, వెలుగు ప్రశాంత్ రెడ్డి, మందుల ఉపేందర్, నగర ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు యలమందల జగదీష్, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కీ గోపి, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్వీ రెడ్డి, ఉపాధ్యక్షులు పానకాలరావు,రేపాక యాదగిరి, పులి శ్రీనివాసరావు మూల జీవన్ రెడ్డి, నాయకులు తిరుపతిరావు,ఉల్లోజు రమేష్, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, , రోసి రెడ్డి, నాగ శేఖర్, బోనగిరి యాదగిరి, మోహన్, కూరపాటి నరేష్, నల్లమోతు శ్రీను, రోజా, కిరణ్మయి, మాధవి, బత్తుల శంకర్, రవీందర్, రవి, మంద వెంకటేశ్వర్లు, పెంటి వెంకటేశ్వర్లు,రేగళ్ల లక్ష్మణ్ కొండలరావు, రాంబాబు, సాంబశివరావు, రమేష్, బోడ పట్ల సతీష్, బిక్షం, పాషా, తదితరులు పాల్గొన్నారు.



# నల్గొండ జిల్లా 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

## రాష్ట్ర రోడ్లు, భవనాల, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి



నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్ట 15 : నల్లగొండ జిల్లా కేంద్రంలోని పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఎగురవేసి, పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ
ఎందరో మహనీయుల త్యాగాల ఫలితమే మన స్వాతంత్ర్య భారతదేశమని, స్వాతంత్ర్యం అంటే కేవలం ఒక రోజు జరుపుకునే పండుగ కాదని, దేశ అభివృద్ధి కోసం నిజాయితీగా పనిచేయడం, సమాజం పట్ల బాధ్యతగా నిలబడటమే నిజమైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని అన్నారు.
స్వాతంత్ర్య ఉద్యమంలో, తెలంగాణ సాయుధ పోరాటంలో నల్లగొండ జిల్లా పోషించిన పాత్రను మంత్రి గారు గుర్తుచేస్తూ, నల్లగొండ అంటే పోరాటం, త్యాగం, తిరుగుబాటు, ఆత్మగౌరవానికి ప్రతీక అని పేర్కొన్నారు.
చాకలి ఐలమ్మ, రావి నారాయణరెడ్డి, ఆరుట్ల రామచంద్రారెడ్డి, ఆరుట్ల కమలాదేవి, బొమ్మగాని ధర్మభిక్షం వంటి ఎందరో మహనీయుల పోరాట స్ఫూర్తి ఈ గడ్డకు గర్వకారణమన్నారు.
“నల్లగొండ నా ఊపిరి. మీ ఆశలు, ఆకాంక్షలు నెరవేర్చేందుకు నా శ్వాస ఉన్నంత వరకు పాటుపడతా. నల్లగొండ నీటి కష్టాలు తీర్చేందుకు, అభివృద్ధి బాటలో అగ్రభాగాన నిలబెట్టేందుకు నా సర్వశక్తులు ధారపోస్తా” అని మంత్రి స్పష్టం చేశారు.
తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన మంత్రి పదవిని సైతం తృణప్రాయంగా వదిలి ఉద్యమంలోకి వెళ్లిన విషయాన్ని గుర్తుచేస్తూ, అధికారం శాశ్వతం కాదని.. ప్రజల కోసం చేసిన పోరాటం, త్యాగమే చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోతుందని అన్నారు.
ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతు రుణమాఫీ, రైతు భరోసా, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇండ్లు, గృహజ్యోతి, సన్నబియ్యం, ఆరోగ్యం, విద్య, రహదారులు, తాగునీరు వంటి రంగాల్లో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు.
నల్లగొండ జిల్లాలో ఇప్పటి వరకు
5.35 లక్షల మంది రైతులకు రైతు భరోసా కింద రూ.715 కోట్లు జమ
1.99 లక్షల మందికి ప్రతి నెల రూ.51.28 కోట్ల చేయూత పింఛన్లు
17,873 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు కాగా, 4,360 గృహాలు పూర్తి
గృహజ్యోతి పథకం కింద 2.56 లక్షల కుటుంబాలకు జీరో విద్యుత్ బిల్లులు
రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా 38,403 మంది పేదలకు రూ.119.11 కోట్లతో వైద్య సేవలు
8.73 కోట్ల ఉచిత ఆర్టీసీ ప్రయాణాల ద్వారా మహిళలకు రూ.408.20 కోట్ల ప్రయోజనం
5.42 లక్షల కుటుంబాలకు నాణ్యమైన సన్నబియ్యం పంపిణీ
81,279 కొత్త రేషన్ కార్డుల జారీ
6,092 కి.మీ.ల 441 రహదారుల అభివృద్ధికి రాష్ట్రవ్యాప్తంగా రూ.13,006 కోట్ల నాబీ ప్రాజెక్టులకు శ్రీకారం
నల్లగొండ పట్టణానికి 24 గంటల తాగునీటి లక్ష్యంతో రూ.83 కోట్ల వాటర్ ప్రాజెక్టుకు శంకుస్థాపన, అదనంగా రూ.300 కోట్ల నిధుల మంజూరు
ప్రతి నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ నిర్మాణం
యువత కోసం రూ.20 కోట్లతో చీరాజ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ ఏర్పాటు
యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో 4 యూనిట్ల ద్వారా విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం
నల్లగొండను కేవలం పోరాటాల గడ్డగానే కాకుండా.. అభివృద్ధిలో తెలంగాణకు ఆదర్శంగా నిలిచే జిల్లాగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని మంత్రి తెలిపారు.
“అమరవీరుల త్యాగాల సాక్షిగా.. నల్లగొండను అగ్రభాగాన నిలబెడతానని తెలిపారు
ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు
ఎంపీ రఘువీర్ రెడ్డి ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి
ఎమ్మెల్సీ శంకర్ నాయక్
జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్
నగర మేయర్ బుర్రి చైతన్య
డిప్యూటీ మేయర్ మహమ్మద్ అష్రఫ్ అలీ అమేర్
స్థానిక కార్పొరేటర్ యమ కవిత వివిధ హోదాలో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులు స్వాతంత్ర సమయోధులు ప్రజా ప్రతినిధులు ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

## గీతాంజలి ఇంగ్లీష్ మీడియం స్కూల్ నందు ఘనంగా స్వతంత్ర దినోత్సవ వేడుకలు





దమ్మపేట ఆగస్ట 15 (వుదయం ప్రతినిధి ): బద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం గీతాంజలి హై స్కూల్ నందు 80వ స్వతంత్ర దినోత్సవన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరణన్ని ప్రిన్సిపాల్ వేడిది వెంకటరత్నం జెండాను ఎగారావేయడం జరిగింది అనంతరం స్వతంత్ర దినోత్సవం గురించి ముఖ్యమైన సందేశాన్ని విద్యార్థులు కు అందిచడం జరిగింది విద్యార్థులు జాతీయ నాయకుల వేసాధారణ కార్యక్రమన్ని నిర్వహించడం జరిగింది అదేవిదంగా ఎఫ్ఏ 1పరీక్ష ఫలితలలో మరియు ఆటలు మరియు క్రీడలు ఫలితలలో ప్రధమ మరియు ద్వితీయ బహుమతు లలో విజేతలకు బహుమతులను ముఖ్య అతిధులుగా విచ్చేసినటువంటి ( మాజీ ఎంపీటీసీ)దార మల్లికార్జున రావు మరియు నాగార్జున రావు విజేతలకు బహుమతులను ప్రధానం చేయడం జరిగింది విజేతలకు మరియు విద్యార్థుల కు చక్కటి ప్రసంగన్ని అందించడం జరిగింది ఇ యొక్క కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు మరియు పాఠశాల యాజమాన్యం పాల్గొనడం జరిగింది


## ఐ ఎన్ టి యు సి ఆటో కార్మికుల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



నల్గొండ జిల్లా వుదయం ప్రతినిధి ఆగస్టు 15 : నల్గొండ పట్టణ కేంద్రంలో బస్టాండు ఆవరణంలో ఐ ఎన్ టి యు సి ఆటో రిక్షా కార్మికుల ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు
ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు లింగరాజు ఉపాధ్యక్షులు దశరథ ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు జాతీయ జెండా ఎగరేసి లింగరాజు మాట్లాడుతూ ఆనాడు స్వాతంత్ర కోసం పోరాడిన మహనీయుల త్యాగ ఫలితమే నేడు మనం ఈరోజు అనుభవిస్తున్న ఈ స్వాతంత్ర దినం ఆనాటి స్వాతంత్ర ఉద్యమంలో ప్రతి ఒక్క కార్మికుడు దేశం కోసం పోరాడి వచ్చే భావితరాల కోసం స్వేచ్ఛ సమానత్వం రాజకీయం అనే అంశాలు మనందరికీ ఉండాలని ప్రతి ఒక్క కార్మికుడు పని చేసుకుని కుటుంబాన్ని పోషించుకునే విధంగా నేడు ఈ స్వాతంత్రం ప్రతి ఒక్కరు అనుభవిస్తున్నారని వారు తెలిపారు ఈ కార్యక్రమంలో నల్లగొండ ఆటో యూనియన్ కార్మికుల సంఘ సిబ్బంది తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# విద్యుత్ ఉచ్చుకు బలైన అటవీ ఉద్యోగి

## స్వాతంత్ర్య దినోత్సవం వేళ బనోత్ నవీన్‌కు అటవీ శాఖ ఘన నివాళి జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రం సింగ్




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి)అడవులు, వన్యప్రాణుల సంరక్షణలో విధి నిర్వహిస్తూ అక్రమ వేటగాళ్లు ఏర్పాటు చేసిన విద్యుత్ ఉచ్చుకు బలై ప్రాణాలు కోల్పోయిన అటవీ బీట్ అధికారి బి. నవీన్ త్యాగాన్ని తెలంగాణ అటవీ శాఖ స్మరించుకుంది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నవీన్ సేవలు, ధైర్యం, త్యాగానికి నివాళిగా ప్రత్యేక సందేశాన్ని విడుదల చేసింది.
వన్యప్రాణులను వేటాడేందుకు కొందరు అక్రమంగా ఏర్పాటు చేసిన ప్రాణాంతక విద్యుత్ తీగలను తొలగించే చర్యల్లో భాగంగా విధులు నిర్వహిస్తున్న సమయంలోబు నవీన్ ప్రమాదానికి గురై మృతి చెందారు. వన్యప్రాణుల రక్షణ కోసం అటవీ సిబ్బంది ఎదుర్కొంటున్న ప్రమాదాలకు ఈ ఘటన నిదర్శనంగా నిలిచింది.
“ఆయన సేవ చిరస్మరణీయం”
దేశ సరిహద్దులను సైనికులు కాపాడుతున్నట్లే.. అడవుల్లో అటవీ సిబ్బంది ప్రకృతి సంపద, వన్యప్రాణులు, భవిష్యత్ తరాల కోసం నిరంతరం విధులు నిర్వహిస్తున్నారని అటవీ శాఖ పేర్కొంది. నవీన్ ధైర్యం, సేవలను స్ఫూర్తిగా తీసుకుని అడవుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ సహకరించాలని పిలుపునిచ్చింది.
అక్రమ విద్యుత్ ఉచ్చులకు అడ్డుకట్ట వేయాలి
వన్యప్రాణులను వేటాడేందుకు విద్యుత్ తీగలు, ఉచ్చులు, ఇతర అక్రమ పద్ధతులను వినియోగించడం అత్యంత ప్రమాదకరమని అటవీ శాఖ స్పష్టం చేస్తోంది. ఇలాంటి ఉచ్చులు వన్యప్రాణులకే కాకుండా వాటిని తొలగించేందుకు వెళ్లే అటవీ సిబ్బంది, స్థానిక ప్రజల ప్రాణాలకు కూడా ముప్పుగా మారుతున్నాయి.
తెలంగాణ అటవీ శాఖ ఇప్పటికే అక్రమ వేట ఉచ్చుల గుర్తింపు, తొలగింపునకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. అనుమానాస్పద విద్యుత్ తీగలు, ఉచ్చులు లేదా అక్రమ వేటకు సంబంధించిన సమాచారం కనిపిస్తే వెంటనే అటవీ అధికారులకు సమాచారం అందించాలని సూచించింది.
“ఇకపై మరో ప్రాణం పోకూడదు”
బి. నవీన్ త్యాగం వృథా కాకుండా అడవుల్లో అక్రమ వేటను అరికట్టేందుకు మరింత కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. వన్యప్రాణులను కాపాడే అటవీ సిబ్బంది భద్రతకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.
“ఆయన సేవ.. ఆయన ధైర్యం.. మన బాధ్యత”
నవీన్‌కు నివాళి అర్పిస్తూ..
అడవులను కాపాడుదాం
-- వన్యప్రాణులను రక్షిద్దాం
-- రక్షకుల ప్రాణాలను కాపాడుదాం.

## బేతెస్థ ఫౌండేషన్లో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు:లిఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ దుర్గం కరుణ శ్రీ



సూర్యాపేట, ఆగస్టు 15: వుదయం ప్రతినిధి : 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా శాంతినగర్లోని బేతెస్థ ఫౌండేషన్ ప్రాంగణంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ దుర్గం కరుణ శ్రీ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు.
ఈ సందర్భంగా ఫౌండర్ ఠ మేనేజింగ్ ఫైనాన్స్ ట్రస్టీ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ, 1947 ఆగస్టు 15న భారతదేశం బ్రిటిష్ బానిసత్వం నుంచి విముక్తి పొందిందని తెలిపారు. దేశం కోసం ప్రాణాలర్పించిన వీరుల త్యాగఫలితమే నేటి స్వేచ్ఛ అని అన్నారు.
దేశ ప్రజలందరూ ఒక కుటుంబంగా కలిసి ఉండాలని ఆకాంక్షించారు. బేతెస్థ ఫౌండేషన్/మినిస్ట్రీస్/ఎంటర్ప్రైజెస్ తరపున జెండా వందన కార్యక్రమం నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రూరల్ అధ్యక్షులు రెవ. యల్క ప్రభాకర్, రెవ. డా. పంది మార్క, పాస్టర్ కొండేటి లాజర్ తో పాటు పలువురు పాస్టర్లు, ప్రముఖులు పాల్గొన్నారు.

## కందుకూరులో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు



సత్తుపల్లి ఆగస్టు 15 ( వుదయం ప్రతినిధి ) వేంసూర్ మండల పరిధిలోని కందుకూరు గ్రామ పంచాయతీలో సర్పంచ్ మందపాటి వెంకటరెడ్డి 80వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ గొర్ల ప్రభాకర్ రెడ్డి పంచాయతీ సెక్రటరీ సునీత గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యం హక్కు మాత్రమే కాదు.. బాధ్యత కూడా ప్రొఫెసర్ రామకృష్ణ కొలికిపోగు



అశ్వారావుపేట, ఆగస్ట 15, (వుదయం ప్రతినిధి) : అశ్వారావుపేట: నెక్స్ట్ జనరేషన్ ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలోని కిడ్జీ పాఠశాలలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రొఫెసర్ రామకృష్ణ కొలికిపోగు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, చిన్నారులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర్య దినోత్సవం కేవలం ఒక వేడుక కాదని, దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడానికి మన పూర్వీకులు, తల్లిదండ్రుల తరాలు చేసిన త్యాగాలను స్మరించుకునే పవిత్ర సందర్భమని ఆయన అన్నారు. “స్వాతంత్ర్యం మన హక్కు మాత్రమే కాదు.. న్యాయబద్ధమైన, ఐక్యమైన, అభివృద్ధి చెందిన భారతదేశాన్ని నిర్మించడం మన బాధ్యత” అని పేర్కొన్నారు.
దేశాన్ని భవిష్యత్తులో సూపర్ పవర్‌గా తీర్చిదిద్దడంలో నాణ్యమైన విద్య కీలక పాత్ర పోషిస్తుందని ఆయన అన్నారు. ఒక మంచి ఉపాధ్యాయుడు లక్షలాది మంది విద్యార్థుల జీవితాల్లో వెలుగులు నింపగలడు” అని పేర్కొంటూ, ఉపాధ్యాయులు పిల్లల పట్ల సానుభూతితో వ్యవహరించాలని, ఆధునిక, ఉత్తమ బోధనా పద్ధతులను అవలంబిస్తూ బోధన--అభ్యసన ప్రక్రియను మరింత ప్రభావవంతంగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు.
ఈ సందర్భంగా విద్యార్థులు దేశభక్తి, సాంస్కృతిక ప్రదర్శనలు, వివిధ కార్యక్రమాలతో ఆకట్టుకున్నారు. చిన్నారులు ప్రదర్శించిన దేశ స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణ చత్రపతి శివాజీ, ఝాన్సీ లక్ష్మీబాయి, నెహ్రూ , నేతాజీ సుభాష్ చంద్రబోస్, అంబేద్కర్ , భారత మాత, పైలట్ వేషాలు ఆకట్టుకున్నాయి. వివిధ రంగాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసారు. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకలు దేశభక్తి, జాతీయ స్ఫూర్తితో ఉత్సాహంగా సాగాయి.

# ప్రజాస్వామ్యానికి పాత్రికేయులే కాపలాదారులు!

## స్వాతంత్ర్యం అంటే జెండా ఎగురవేయడం మాత్రమే కాదు.. ప్రజల పక్షాన నిలబడటమే నిజమైన స్ఫూర్తి



అనంతగిరి ఆగస్టు 15 వుదయం : స్వాతంత్ర్యం అంటే కేవలం జెండా ఎగురవేయడం కాదని, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ప్రజల పక్షాన నిలబడటమే అసలైన స్వాతంత్ర్య స్ఫూర్తి అని అనంతగిరి మండల ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి ఇరుగు వెంకటేశ్వర్లు అన్నారు. 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ..ఎందరో మహనీయుల త్యాగాల ఫలితంగానే దేశానికి స్వాతంత్ర్యం లభించిందని పేర్కొన్నారు. వారి త్యాగాల స్ఫూర్తితో ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కట్టుబడి ఉండాలని పిలుపునిచ్చారు.
ప్రశ్నించడమే పాత్రికేయ ధర్మం
ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడం, అధికార యంత్రాంగాన్ని ప్రశ్నించడం, బాధితులకు అండగా నిలవడం పాత్రికేయుల ప్రధాన బాధ్యత అని వెంకటేశ్వర్లు అన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా పాత్ర అత్యంత కీలకమని, స్వేచ్ఛాయుత జర్నలిజం బలోపేతమైనప్పుడే ప్రజాస్వామ్యం మరింత పటిష్టమవుతుందని అన్నారు.
ప్రజల గొంతుకగా నిలుస్తూ నిజాన్ని నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడమే పాత్రికేయుల బాధ్యత అని పేర్కొన్నారు. అనంతగిరి మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, పాత్రికేయ మిత్రులకు 80వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# దమ్మపేటలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు






దమ్మపేట ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి ): 80 వ భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని దమ్మపేట లో ఘనంగా 80 వ సంవత్సరం వేడుకలు నిర్వహించడం జరిగింది ముందుగా గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, కార్యదర్శి బండి అనంత కుమార్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉదయం 8:00 గంటలకు జాతీయ పతాకావిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ జెండా ఆవిష్కరించి పాలకవర్గం, సిబ్బంది, గ్రామస్తులతో కలిసి జాతీయ గీతం ఆలపించారు, తదనంతరం, తదనంతరంపశు వైద్యశాలలో, ఎండిఓ కార్యాలయంలో, తాసిల్దార్ కార్యాలయంలో, సహకార సంఘం పరపతి కార్యాలయంలో, కోపరేటివ్ బ్యాంకు నందు జెండాలు ఆవిష్కరించి జాతీయ గీతాలను ఆలాపించారు, తదనంతరం స్వీట్లు పంచుకుని అందరూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ఆనందదాయకంగా దేశభక్తిని ఐక్యతను చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, దార మల్లికార్జునరావు, అధికారులు, గ్రామ ప్రజలు రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు తదనంతరం తెలంగాణ పంచాయతీరాజ్ శాఖ ఆదేశాల మేరకు 8:30 గంటలకు సర్పంచ్ అధ్యక్షతన జీ.పీ.డీ.పీ ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఎల్లినో ప్రభావం వలన రాష్ట్రంలో వర్షపాతం లోటు తగ్గి నీటి వనరులు లేని కారణంగా వరికి బదులుగా తక్కువ నీటితో పండే ఆరుతడి లేదా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, చాట్ల శ్రీనివాసరావు, రూపా రాంబాబు, బత్తుల సాయి, గోళ్ళ భవాని కృష్ణ యాదవ్, ఉయ్యాల లక్ష్మీనారాయణ, దాసరోజు సరిత రామారావు, పూనెం పోలమ్మ షేక్ గోరె, చిన్నశెట్టి నాగలక్ష్మి ముక్తేశ్వరరావు, బద్దె వెంకటలీల రాంబాబు, పసుమర్తి కుసుమాంబ, ధర్మసోతు పద్మ, గ్రామస్తులు పైడి వెంకటేశ్వరరావు, దారా మల్లిఖార్జునరావు, చిన్నశెట్టి యుగంధర్, చిట్టిబాబు, కక్కిరాల రమేష్, వనమాల శ్రీనివాసరావు, వసంత, సూరిబాబు, ఎం.డి వలీపాషా, గట్ల వెంకటేశ్వరరావు, సర్వేశ్వరరావు, నాగరాజు, పిట్టల శ్రీనివాసరావు, చవ్వా పోలయ్య, పగడాల కృష్ణారావు, దేవయ్య, గోపి, దారా నాగేశ్వరరావు, కందుల వెంకటేశ్వరరావు, చిలుకబత్తుల లక్ష్మణరావు, శంకరవర అయ్యప్ప, పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కులమతాలకు అతీతంగా.. జెండా పండుగ!

## భువనగిరి పట్టణంలోని 23వ వార్డులో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఆవిష్కరించిన కౌన్సిలర్ బర్రె పూజిత - జహంగీర్ మాజీ చైర్మన్....



యాదాద్రి భుశపగిరి ఆగస్టు 15 ( వు దయం ప్రతినిధి ): కులం, మతం, ప్రాంతం అనే భేదాలు లేని ఏకైక జాతీయ పండుగ స్వాతంత్ర్య దినోత్సవమని 23వ వార్డు కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ అన్నారు. దేశ ప్రజలందరినీ ఒకే తాటిపైకి తీసుకువచ్చే మహత్తర పండుగగా స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతి ఒక్కరూ ఘనంగా జరుపుకోవాలని వారు పిలుపునిచ్చారు.
80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి మున్సిపల్ పట్టణంలోని 23వ వార్డులో శుక్రవారం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బర్రె పూజిత–జహంగీర్ మాజీ చైర్మన్ పాల్గొని జాతీయ పతాకాన్ని ఎగురవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. అనంతరం ప్రజలు, చిన్నారులు, స్థానికులతో కలిసి స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కౌన్సిలర్ బర్రె పూజిత జహంగీర్ మాట్లాడుతూ.. వార్డులో జెండా పండుగ వాతావరణం చూసిన అనంతరం తన పాఠశాల రోజుల జ్ఞాపకాలు గుర్తుకొచ్చాయని అన్నారు. చిన్నతనంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పాఠశాలలను జాతీయ జెండాలతో అలంకరించి, వివిధ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని, అనంతరం బహుమతులు అందుకునే రోజులను గుర్తుచేసుకున్నారు. నేటి తరం పిల్లలకు కూడా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు, దేశ స్వాతంత్ర్య విలువలు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు.

# సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఇక జాప్యం వద్దు

**భూసేకరణను వేగవంతం చేసి డిస్ట్రిబ్యూటరీ కాలువల పనులు పూర్తి చేయాలి**
**ఈ నెలాఖరులోగా ఎత్తిపోతల ద్వారా నీటిని విడుదల చేసేలా చర్యలు**
**వచ్చే ఏడాది జూన్ నాటికి మూడు లక్షల ఎకరాలకు సాగునీరు**
**మారెళ్లపాడు ఎత్తిపోతల పనులను వేగవంతం చేయాలి**
**రైతులకు న్యాయమైన నష్టపరిహారం చెల్లిస్తాం: మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

సీతారామ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ కాలువల పనుల్లో ఇక ఎలాంటి జాప్యం లేకుండా భూసేకరణను వేగవంతం చేసి పనులను పూర్తి చేయాలని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం అశ్వాపురం మండలం బిజీ కొత్తూరు వద్ద సీతారామ ఎత్తిపోతల పథకం పంప్‌హౌస్‌ను పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ తో కలిసి మంత్రి పరిశీలించారు. ఈ సందర్భంగా డిస్ట్రిబ్యూటరీ కాలువలకు సంబంధించిన భూసేకరణ, పైప్‌లైన్ పనులు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని ఇరిగేషన్ శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీతారామ ఎత్తిపోతల పథకం పంపును ఆన్ చేసి నీటిని దిగువకు విడుదల చేశారు. ఈ నెలాఖరులోగా సీతారామ ఎత్తిపోతల పథకం నుంచి నీటిని విడుదల చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఇప్పటికే కొంత ఆలస్యం జరిగిందని, ఇకపై ఒక్కరోజు కూడా జాప్యం లేకుండా పనులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గోదావరిలో ప్రవాహం ఉన్నప్పుడే నీటిని ఎత్తిపోసుకునేలా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. పైప్‌లైన్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఇరిగేషన్ శాఖ అధికారులను ఆదేశించారు.

ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు ఏర్పడే సమయంలో సీతారామ ప్రాజెక్టు నీరు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని మంత్రి తెలిపారు. తుమ్మల చెరువు నిండడం ద్వారా సాగునీటి ప్రయోజనాలతో పాటు పర్యాటక అభివృద్ధికి కూడా అవకాశం ఏర్పడుతుందన్నారు. బూర్గంపాడు మండలంలో సుమారు 25 వేల ఎకరాలకు సాగునీరు అందించి సుభిక్షంగా పంటలు పండించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఆగస్టు నుంచే ఆరుతడి పంటలకు నీరు అందించే అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.అనంతరం మారెళ్లపాడు ఎత్తిపోతల పథకం పనులను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పరిశీలించారు. పనులు ఇంకా పూర్తి కాకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, భూసేకరణతో పాటు నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. భూసేకరణకు



అవసరమైన నష్టపరిహారాన్ని ప్రభుత్వం చెల్లిస్తుందని రైతులకు వివరించారు. భూసేకరణను వేగవంతం చేసేందుకు రైతులు సహకరించాలని కోరారు. ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి రైతులే కొబ్బరికాయ కొట్టి ప్రారంభించాలని రైతులతో మంత్రి అన్నారు. వందల కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన ప్రాజెక్టు పనులు కొంతమంది రైతుల కారణంగా నిలిచిపోవడం సమంజసం కాదని మంత్రి అన్నారు. కొంతమంది కోసం ఎక్కువ మంది రైతులకు కలిగే ప్రయోజనాలను వదులుకోలేమని స్పష్టం చేశారు. రైతులకు నష్టం కలగకుండా నష్టపరిహారం చెల్లిస్తూ భూసేకరణను పూర్తి చేసి, ప్రాజెక్టు పనులను వేగవంతం చేసి సాగునీటిని అందించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు రైతులు ప్రజాప్రతినిధులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



యాదాద్రి భువనగిరి (వుదయం ప్రతినిధి ): స్థానిక భువనగిరి జేఏసీ తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారుల సంగం రాష్ట్ర అధ్యక్షుడు పూస శ్రీనివాస్ గారు జెండాను ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమరయోధులందరికీ జోహార్లు అర్పించి తెలంగాణ ఉద్యమకారులను వారి స్ఫూర్తిని కొనియాడారు వారి ఆకాంక్షను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేయడం జరిగింది అదేవిధంగా తెలంగాణ ఉద్యమకారులను తెలంగాణ స్వాతంత్ర సమరయోధులుగా గుర్తించాలని ప్రభుత్వానికి విన్నవించడం జరిగింది ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహాధ్యక్షులు కొడిమాల కృష్ణ ప్రధాన కార్యదర్శి జంపాల శ్రీనివాస్ రాష్ట్ర అధికార ప్రతినిధులు గొర్ల లక్ష్మణ్ గోపరాజు గణేష్. పట్టణ అధ్యక్షుడు మంతపురి వినోద్ కుమార్. జిల్లా ఉపాధ్యక్షులు ముదిగొండ మహేందర్. మరియు తదితర ఉద్యమకారులు స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు

## కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



మునగాల, ఆగస్టు 15 (వుదయం): మునగాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాసర్ల కోటేశ్వరరావు జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండాకు వందనం చేశారు. ఈ సందర్భంగా కాసర్ల కోటేశ్వరరావు మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు, దేశ ఐక్యత, సమగ్రతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని పేర్కొన్నారు. దేశాభివృద్ధిలో యువత, ప్రజల భాగస్వామ్యం ఎంతో కీలకమని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్, ఉప సర్పంచ్ కాసర్ల వెంకటేశ్వర్లు, వార్డు మెంబర్లు, గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈధరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్లపాటి శ్రీనివాస్, ఉప్పుల జానకిరెడ్డి, గండు అంజయ్య, సోషల్ మీడియా కోఆర్డినేటర్ మండవ శ్రీనివాస్ (ఆర్.ఎం.పి), మండవ శ్రీనివాస్ (గాలి మిషన్), గుండు నాగేశ్వరరావు, అక్కినపల్లి రవి, వాసా శ్రీనివాస్, చెక్క కిషోర్, శెట్టి గిరి, బెజవాడ గోవర్ధన్, గన్న నరసింహారావు, కంటూ శ్రీను, ఎస్.కే. గౌస్, వల్లోజు వెంకటకృష్ణ, చిన్న తదితరులు పాల్గొన్నారు.


## అంబేడ్కర్ విగ్రహం కేవలం ఒక రూపం కాదు. అది సమానత్వానికి ప్రతిక-ఎమ్మెల్యే జారే



అశ్వరావుపేట ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) : అశ్వారావుపేట పోలీస్ స్టేషన్ రింగ్‌రోడ్ సెంటర్లోని భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే ఆదినారాయణ పాల్గొని విగ్రహాన్ని ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ -- ఈ విగ్రహం సమానత్వానికి ప్రతీక అని, సామాజిక న్యాయానికి చిహ్నమని, ప్రతి పేద కుటుంబానికి ఆశాజ్యోతిగా మరియు ప్రతి యువకుడికి స్ఫూర్తిగా నిలుస్తుందని పేర్కొన్నారు. అంబేడ్కర్ గారి జీవితం మనందరికీ ఆదర్శమన్నారు. చిన్నతనంలోనే కుల వివక్షను ఎదుర్కొని చదువుతో ప్రపంచాన్ని గెలిచారని కొనియాడారు. పుట్టుక మన చేతిలో ఉండదు, కానీ జీవితాన్ని ఎలా తీర్చిదిద్దుకోవాలో మన చేతిలోనే ఉంటుందని ఆయన మనకు గొప్ప సందేశం ఇచ్చారన్నారు. బాబాసాహెబ్ డా. బి.ఆర్. అంబేద్కర్ బహుభాషావేత్త అని, ఆర్థికశాస్త్రం, రాజకీయశాస్త్రం, న్యాయశాస్త్రం, చరిత్ర అన్నింటిలో నిష్ణాతులని తెలిపారు. అణగారిన వర్గాల కోసం జీవితాంతం పోరాటం చేశారని, సమాజం కోసం జీవిస్తూ అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. గౌరవంగా జీవించడం ప్రతి మనిషి హక్కు అని నేర్పించారని, మన దేశానికి ఆయన అందించిన అత్యంత గొప్ప కానుక రాజ్యాంగం అని స్పష్టం చేశారు. రాజ్యాంగం ద్వారా ప్రతి భారతీయుడికి సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం అందించినందుకే ఆయనను భారత ప్రజాస్వామ్య శిల్పిగా పిలుస్తామన్నారు. యువత బాబాసాహెబ్ జీవితాన్ని చదవాలని, రాజ్యాంగాన్ని తెలుసుకుని విద్యను ఆయుధంగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. బాబాసాహెబ్ చెప్పిన మార్గంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, మానవ గౌరవం కోసం మనమందరం కలిసి ముందుకు సాగుదామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ జూపల్లి శశికళ ,వైస్ చైర్మన్ జూపల్లి రమేష్ ,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రం ,అంబేద్కర్ కమిటీ సభ్యులు, బూసి పాండు ,నూనె హనుమంతరావు, నార్లపాటి రాములు ,మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు గాను కలెక్టర్ చేతుల మీదుగా డీఎంహెచ్ఓ డా. పెండెం వెంకటరమణకు అవార్డు

### ప్రజారోగ్యానికి అంకితభావంతో సేవలు: డా. పెండెం వెంకటరమణ



సూర్యాపేట, ఆగస్టు 15: వుదయం ప్రతినిధి : 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఉత్తమ సేవలు అందించిన అధికారులకు, సిబ్బందికి సన్మానాలు నిర్వహించారు. ఈ క్రమంలో వైద్య ఆరోగ్య శాఖలో విశేష సేవలు అందించినందుకు గాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. పెండెం వెంకటరమణ కు అవార్డు లభించింది. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో జరిగిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ చేతుల మీదుగా డీఎంహెచ్ఓ డా. వెంకటరమణ సన్మానం, అవార్డు అందుకున్నారు. కరోనా సమయం నుంచి ఇప్పటి వరకు జిల్లాలో ప్రజారోగ్య పరిరక్షణ కోసం అహర్నిశలు కృషి చేసిన డా. వెంకటరమణ సేవలను కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రభుత్వ ఆసుపత్రుల బలోపేతం, టీకా కార్యక్రమాల అమలు, ఆరోగ్య శిబిరాలు, మాతా శిశు సంరక్షణ, హెచ్ పి వి వ్యాక్సినేషన్లో జిల్లాను రాష్ట్రంలో 3వ స్థానానికి తీసుకెళ్లడంలో ఆయన పాత్ర కీలకమని కొనియాడారు. అవార్డు అందుకున్న అనంతరం డా. వెంకటరమణ మాట్లాడుతూ, ఈ గుర్తింపు తన ఒక్కరి ది కాదని, జిల్లాలోని వైద్య సిబ్బంది, అధికారులు అందరి సమిష్టి కృషి ఫలితమని అన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు మరింత కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్ఓ ప్రేమ్ రాజ్, జిల్లా అధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## అశ్వారావుపేట బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

### పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు

అశ్వారావుపేట ఆగస్టు 15 (వుదయం ప్రతినిధి) : అశ్వారావుపేట మండల బీ ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆగస్టు 15 స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. అశ్వారావుపేట రింగ్ రోడ్డు సెంటర్ లోని తెలంగాణ తల్లి విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు గారు ముఖ్య అతిథిగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు. ప్రముఖ ప్రైవేట్ వైద్యురాలు, బీ ఆర్ ఎస్ పార్టీ 14వ వార్డు కౌన్సిలర్ భూక్యా ఉదయ జ్యోతి గారు ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... "200 సంవత్సరాల పాటు బ్రిటిష్ వారి బానిస సంకెళ్లలో మగ్గిన మన దేశం, లక్షలాది మంది ప్రాణ త్యాగాలతో ఈ రోజు స్వేచ్ఛా వాయువులు పీలుస్తోంది. భగత్ సింగ్, అల్లూరి, కొమురం భీం లాంటి వీరులు ఉరికంబం ఎక్కి, గుండెల్లో తూట్లు తిని మనకు ఈ స్వాతంత్ర్యాన్ని ఇచ్చారు. వారి రుణం మనం ఎన్నటికీ తీర్చుకోలేము. దీ=ా పార్టీ ఎప్పుడూ త్యాగాలను గౌరవిస్తుంది. తెలంగాణ కోసం ప్రాణాలిచ్చిన అమరుల ఆశయాలను కొనసాగిస్తుంది" అని ఉద్వేగంగా ప్రసంగించారు.
కార్యక్రమంలో సింగరేణి రిటైర్డ్ ఉద్యోగి జుజ్జురపు శ్రీరామ్ మూర్తి మాట్లాడుతూ అందరి కళ్లను చెమ్మగిల్లచేశారు.
"అన్నా... స్వాతంత్ర్యం అంటే కేవలం సెలవు రోజు కాదు. ఏ తల్లి కడుపు కోత, ఏ భార్య మాంగళ్యం తెగిపోయిందో తెలుసా? సరిహద్దులో ఒక జవాను చనిపోతే ఆ ఇంట్లో దీపం ఆరిపోతుంది. వాళ్ల త్యాగాలను మనం గుర్తుంచుకోవాలి. లేకుంటే మనం చేసే జెండా వందనానికి అర్థం ఉండదు" అని కన్నీటి పర్యంతమయ్యారు.
బీ ఆర్ ఎస్ నాయకురాలు కాసాని పద్మ గారు మాట్లాడుతూ మన పిల్లలు హాయిగా బడికి వెళ్తున్నారంటే దానికి కారణం అప్పటి త్యాగాలు. మనం ఇప్పుడు స్వేచ్ఛగా మాట్లాడుతున్నామంటే, దానికి వేలాది మంది ప్రాణాలు బలి అయ్యాయి" అంటూ దేశభక్తి ఉద్రేకంతో మాట్లాడి సభికులను కదిలించారు.
భూక్యా ఉదయ జ్యోతి మాట్లాడుతూ
జాతీయ జెండాను ఆవిష్కరించిన బీ ఆర్ ఎస్ 14వ వార్డు కౌన్సిలర్ భూక్యా ఉదయ జ్యోతి గారు మాట్లాడుతూ.
"మనం ఇక్కడ హాయిగా పండగ చేసుకుంటున్నాం. కానీ సరిహద్దులో మన సైనికులు మంచులో, ఎడారిలో కుటుంబాలను వదిలి కాపలా కాస్తున్నారు అని అన్నారు.
ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,



వివిధ సంఘాల ప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జాతీయ గీతాలతో, నినాదాలతో వాతావరణాన్ని దేశభక్తి మయం చేశారు. చివరగా అమరులకు 2 నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు.
అనంతరం
జాతీయ గీతాన్ని ఆలపించారు.
జాతీయ జెండా ఎగరవేసిన తర్వాత
తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేశారు .
ఈ కార్యక్రమంలో
బీ ఆర్ ఎస్ పార్టీ నాయుకులు
కాసాని చంద్రమోహన్, మాజీ జడ్పిటిసి అంకత మల్లికార్జున రావు, గొడవర్తి వెంకటేశ్వర్లు, మండల పట్టణ మాజీ అధ్యక్షులు సత్య వరపు సంపూర్ణ, డాక్టర్ భూక్యా ప్రసాద్, జక్కుల రాంబాబు,మోటూరి మోహన్, జుజ్జారపు రాంబాబు, ఎస్ కె ఆసిఫ్,శెట్టిపల్లి రఘురాం, ఆరెపల్లి గోవింద్, బొర్రా వెంకన్న, పండు గణేష్, ఆరెపల్లి రాంబాబు, తగరం జగన్నాథం,పాలవలస జీవన్ రావు, జె.అప్పారావు, కూనసోత్ నవీన్ నాయుక్, సాధు జోస్నాబాయి, రహీమ్ మునిషా,బుక్కురి బుచ్చి బాబు,నార్లపాటి బాబురావు,గంధం ఆనంద్, నార్లపాటి చిన్న అబ్బాయి, బాలి కిరణ్, సోమాని రాజా రమేష్, గాడిచర్ల శివ, రాయుల భారత్, విష్ణు, గంగాధర్, తగరం హరి, బోడపాటి ప్రసాదు, అఖిల్, ఆకాష్,బలరాం ముతయ్య, నాగరాజు, హాసిన్, గాంధీ,ప్రవీణ్, ఆదినారాయణ,లక్షణ్, రాఘవ మరియు యూత్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## ఉత్తమ ఉద్యోగిగా చలిగంటి రాజయ్య



కోదాడ ఆగస్టు 15(వుదయం)
కోదాడ: కోదాడ మున్సిపాలిటీలో సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న చలిగంటి రాజయ్య ఉత్తమ ప్రభుత్వ ఉద్యోగిగా ఎంపికయ్యారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా జిల్లా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చేతుల మీదుగా ప్రశంసాపత్రాన్ని అందుకున్నారు. విధి నిర్వహణలో అంకితభావం, ప్రజలకు అందించిన ఉత్తమ సేవలకు గుర్తింపుగా ఈ పురస్కారం లభించింది. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు, సిబ్బంది రాజయ్యను అభినందించారు.

## వేంసూరు మండలంలో ఘనంగా 80వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

ఖమ్మం ఆగస్టు 15 (పోలీస్ నిఘా) వేంసూరు మండలం పరిధిలోని వారి వారి గ్రామ పంచాయతీల్లో,తాసిల్దార్ ఎంపీడీవో ఐకెపి ఎంఈఓ పశు వైద్యశాల పోలీస్ స్టేషన్ తదితర కార్యాలయాల్లో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మువ్వెనల జెండా ఆవిష్కరించి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో తాసిల్దార్ మాణిక్ రావు డిప్యూటీ తహసీల్దార్ లక్ష్మణ్ ఎంఈఓ చల్లంచర్ల వెంకటేశ్వరరావు ఎన్ పీడీసీల్ ఏ ఈ లు అనిల్ కుమార్ అంకారావు పశు వైద్యాధికారిణి ఎస్కే సఫియా ఆర్ ఐ లక్ష్మయ్య సర్పంచులు కొప్పుల వసంతలక్ష్మి రామిరెడ్డి మందపాటి వెంకటరెడ్డి పుచ్చకాయల శంకర్ రెడ్డి కారుమంచి రజనీప్రసాద్ రంగారెడ్డి అరవపల్లి నరసింహారావు కుక్కపల్లి ధనలక్ష్మి కిరణ్ పోతురాజు చక్రధర్ రావు కాటే జమలారావు గడిపర్తి గడిపర్తి శ్రీనివాసరావు నల్లిపోయిన అంజమ్మ చిన్న కృష్ణ వంట్లా రమేష్ మోరంపూడి అనసూయ యర్ర రమేష్ మేకల ఇందిరమ్మ రమేష్ కనుమల ఆంధ్రయ్య వేల్పుల ప్రసాదు బర్మావతు రాము పొట్లపల్లి శ్రీదేవి భాను ప్రకాష్ ఉప సర్పంచ్ లు మందపాటి రాఘవరెడ్డి మోరంపూడి శ్రీధర్ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం జిల్లా జనరల్ సెక్రెటరీ పుచ్చకాయల సోమిరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కాస్ర చంద్రశేఖర్ రెడ్డి వెల్ది జగన్ మోహన్ రావు పుచ్చకాయల కాంతారెడ్డి నెల్లూరు రాకేష్ కుక్కపల్లి సుధాకర్ కుక్కపల్లి రామకృష్ణ నలిబోయిన చిన్నకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

